# మనసులో మాట

KANCHARLA

సంచలన తెలుగు దిన పత్రిక

## కోస్తాంధ్ర

| | | |
|---|---|---|
| తూర్పు గోదావరి | పశ్చిమ గోదావరి | కృష్ణా |
| గుంటూరు | ప్రకాశం | నెల్లూరు |

మంగళవారం 14 ఏప్రిల్ 2026 పేజీలు : 16




## రాష్ట్రంలో మొక్క జొన్న ఉత్పత్తి..

## మధ్య వ్యాపారులకు పంట..

# పండించిన రైతుకు శాపం

**రాజమహేంద్రవరం(మనసులో మాట), ఏప్రిల్ 13:** ఆంధ్రప్రదేశ్‌లో ఈ రబీలో 12.35 లక్షల ఎకరాల (5.02 ల హెక్టార్లు) లో వరి తరువాత రెండవ అత్యధిక సాగు జరిగిన మొక్కజొన్న తమ ఉత్పత్తులను డిస్ట్రెస్ సేల్ కు అమ్ముకుంటూ తీవ్ర సంక్షోభం లోనికి రైతులు నెట్టివేయ బడుతున్నా.. ఏ మాత్రం రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని వైఎస్సార్ సీపీ ప్రధాన కార్యదర్శి, ఏపీ రాష్ట్ర వ్యవసాయ మిషన్ మాజీ వైస్ చైర్మన్ ఎంవీఎస్ నాగిరెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు.

**మొక్కజొన్న రైతుల సంక్షోభం..**

వ్యవసాయ శాఖ రెండవ ముందస్తు అంచనా ప్రకారం రబీలో మొక్క జొన్న సాగు 1.96 లక్షల హెక్టార్లు ఉత్పత్తి అంచనా కాగా..16.31 లక్షల టన్నులు. హెక్టారు సరాసరి దిగుబడి 8319 కిలోలు.

కానీ క్షేత్ర స్థాయిలో జరిగిన సాగు 5.02 లక్షల హెక్టార్లు (255 శాతం) అధికం జరిగి ఉత్పత్తి 30 నుండి 35 లక్షల టన్నులు పైగా వచ్చిన పరిస్థితి..రెండవ ముందస్తు అంచనా దిగుబడి 8319 కిలోలకు వాస్తవ సాగు లెక్కిస్తే ఉత్పత్తి 41.5 లక్షల టన్నులు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మొక్కజొన్న పంట ఈ రబీలో 12.41 లక్షల ఎకరాలలో సాగు జరిగి సుమారు 30 నుండి 35 లక్షల టన్నులు పైగా పండించి రైతులు ప్రస్తుతం తీవ్ర ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నారు.

కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన కనీస మద్దతు ధర (ఎంఎస్పీ) క్వింటాల్‌కు సుమారు రూ.2400లుగా ఉన్నప్పటికీ, మార్కెట్‌లో రైతులు పొందుతున్న ధరలు చాలా తక్కువగా ఉండటం ఆందోళనకరం.

**తాజా మార్కెట్ వివరాల ప్రకారం..**

2026 రబీ లో ఆంధ్రప్రదేశ్‌లో మొక్కజొన్న సగటు ధర కనిష్ఠ స్థాయికి పడిపోయినది.

కనిష్ట ధరలు రూ.1400లు వరకు పడిపోయాయి. కొన్ని ప్రాంతాల్లో రూ.1400రూ1600ల మధ్య రైతులు తమ పంటను అమ్ముకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. రాష్ట్ర వ్యాప్తంగా సగటు ధరలు రూ.1500రూ.1800ల మధ్య అమ్ము కుంటున్నారు.

ఈ ధరలు ఎంఎస్పీ కంటే క్వింటాల్‌కు రూ.600రూ.900ల వరకు తక్కువగా ఉండటం వల్ల రైతులు తీవ్ర నష్టాల్లోకి వెళ్లుతున్నారు. పంట ఉత్పత్తి ఖర్చు క్వింటాలుకు షుమారు రూ.2000రూ.2200ల వరకు ఉండగా, రైతులకు లాభం కాకుండా నష్టం వస్తోంది. అత్యధికంగా సాగు అనంతపురం 83 వేల ఎకరాలు, కర్నూలు లక్ష ఎకరాలు , నంద్యాల 1.53 లక్షలు, ప్రకాశం 79 వేలు, బాపట్ల 1.19 లక్షలు, గుంటూరు 79 వేలు, ఎన్ టి ఆర్ 58 వేలు, ఏలూరు 78 వేలు, విజయనగరం 1.13 లక్షలు, శ్రీకాకుళం 87 వేలు ఎకరాలు.. తరువాత వైఎస్ఆర్ కడప 26 వేలు, శ్రీ సత్య సాయి 30 వేలు, తూర్పు గోదావరి 27 వేలు, పార్వతీపురం మన్యం 30 వేల ఎకరాలలో రాష్ట్ర వ్యాప్తంగా సాగు చేసి ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించక పోవడంతో మార్కెట్లో పోటీ లేక రైతులు మధ్యవర్తుల ఒత్తిడితో తక్కువ ధరలకు పంటను విక్రయిస్తూ తీవ్రంగా నష్ట పోతున్నారు. మొక్క జొన్న, జొన్న కొనుగోలుకు కేంద్ర ప్రభుత్వం మద్దతు ఇచ్చిన సందర్భాలు చాలా తక్కువ అని ఎంవీఎస్ నాగిరెడ్డి అన్నారు. గత ప్రభుత్వంలో వై యస్ జగన్ మోహన రెడ్డి ముఖ్యమంత్రి గా ఉండగా పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వమే 2019-20 లో 4,17,268 టన్నులు, 2020-21 లో 3,06,713 టన్నులు, 2022-23 లో 73,302 - మిగతా వార్త 2లో



మనసులో మాట దినపత్రికను ప్రారంభించిన డిప్యూటీ స్పీకర్ కనుమూరి రఘురామ కృష్ణంరాజు

## మనసులో మాట

## చాలా బాగుంది.!



వార్త 2 లో



## వైద్య సేవల్లో నిర్లక్ష్యం

# సహించేది లేదు

- **పేదలకు నాణ్యమైన వైద్యం అందించడమే కూటమి లక్ష్యం -ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్**
- **జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో ఆకస్మిక తనిఖీ**
- **రోగులతో నేరుగా మాట్లాడి సమస్యలపై ఆరా**
- **వైద్యసేవల్లో నిర్లక్ష్యం సహించబోమని అధికారులకు హెచ్చరిక**

**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఏప్రిల్ 13:** పేద ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్యసేవలు అందించడమే కూటమి ప్రభుత్వ - మిగతా వార్త 2లో




రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు కృతజ్ఞతలు తెలిపిన ఎంపీ హరీష్ మిగతా 2

## ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసిన సౌత్ జోన్, నార్త్ జోన్ డీఎస్పీలు



**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఏప్రిల్ 13:** తూర్పు గోదావరి జిల్లా ఎస్పీ డీ నరసింహ కిషోర్ ను సోమవారం సౌత్ జోన్ డీఎస్పీ ఏ శివప్రియ, నార్త్ జోన్ డీఎస్పీ సీహెచ్ జీవన లు జిల్లా పోలీసు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలసి రిపోర్ట్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డీ నరసింహ కిషోర్ ఇద్దరు డీఎస్పీ లను అభినందించి, తమకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణ, ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించడంలో నిబద్ధతతో పనిచేయాలని ఆదేశించారు.





నేడు డాక్టర్ బీఆర్ అంబేడ్కర్

## 135 వ జయంతి

- **గోకవరం బస్టాండు వద్ద జిల్లా స్థాయి వేడుకలకు భారీ ఏర్పాట్లు**
- **ఇంచార్జి జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి ఎం సందీప్**

**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఏప్రిల్ 13:** భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ 135వ జయంతి వేడుకలు రాష్ట్రోత్సవంగా తూర్పు గోదావరి జిల్లా స్థాయిలో ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు ఇంచార్జి జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి ఎం సందీప్ సోమవారం ఒక ప్రకటనలో తెలియజేశారు.

మిగతా 2



## వైద్య సేవల్లో నిర్లక్ష్యం

# సహించేది లేదు

– మొదటి పేజీ తరువాయి ప్రధాన లక్ష్యమని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని ఆయన ఆకస్మికంగా పరిశీలించి వైద్యసేవల స్థితిగతులపై సమగ్రంగా ఆరా తీశారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులు, వారి సహాయకులతో ఎమ్మెల్యే నేరుగా మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. వైద్య సేవలు అందుతున్న తీరుపై అభిప్రాయాలు అడిగి తెలుసుకుంటూ, ఎటువంటి ఇబ్బందులు ఉన్నా వెంటనే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ సందర్భంగా సిటీ స్కాన్, ఎక్స్‌రే, ఓపీ, ఇతర కీలక విభాగాలను పరిశీలించిన ఎమ్మెల్యే... పేషెంట్లకు అందుతున్న సేవలపై అధికారులను ప్రశ్నించారు. అవసరమైన చోట సదుపాయాలు మెరుగుపర్చాలని, పరికరాలు ఎప్పటికప్పుడు పనిచేసేలా చూడాలని, మందుల కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రి అనేది పేదల ప్రాణాధారం... ఇక్కడికి వచ్చే ప్రతి రోగికి మెరుగైన వైద్యం అందేలా చూడటం మన బాధ్యతని వైద్యులకు సూచించారు. వైద్య సేవల్లో నిర్లక్ష్యం, అలసత్వం ఏ రూపంలో ఉన్నా సహించేది లేదని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజారోగ్య రంగాన్ని బలోపేతం చేసేందుకు కట్టుబడి ఉందని, రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రిని మరింత అభివృద్ధి చేసే దిశగా అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు తెలిపారు. కూటమి నాయకులు, వైద్యులు ఆయన వెంట ఉన్నారు.

## రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు కృతజ్ఞతలు తెలిపిన ఎంపీ హరీష్ బాలయోగి

**అమలాపురం( మనసులోమాట) ఏప్రిల్ 13:** ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి బిల్లు ఆమోదం తెలిపినందుకు గాను సోమవారం ఢిల్లీ లో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముతో, రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ , సహచర ఎంపీ లతో కలిసి అమలాపురం ఎంపీ గంటి హరీష్ బాలయోగి భేటీ అయ్యారు. రాష్ట్ర రాజధాని అమరావతికి ఆమోదం తెలుపడం పై రాష్ట్రపతి ముర్ము కు ఎంపి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎంపి మాట్లాడుతూ గత వైఎస్ ఆర్సిపి పాలనలో ఐదేళ్లు పాటు ఆంధ్రప్రదేశ్ రాజధాని ఏదో ఎవరిఅర్థంకాక అయోమయంలో రాష్ట్ర ప్రజలు తలలు పట్టుకున్నారని కూటమి ప్రభుత్వం లో రాష్ట్ర ముఖ్య మంత్రి నారాచంద్రబాబు నాయుడు ఏపి రాష్ట్రరాజధానికి అమరావతని రాజముద్ర వేయించారని హరీష్ బాలయోగి పేర్కొన్నారు.

## నేడు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 135 వ జయంతి

– మొదటి పేజీ తరువాయి భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను నేటి (మంగళవారం) ఉదయం 10 గంటలకు రాజమహేంద్రవరం నగరంలో గోకవరం బస్టాండు సమీపంలోని నగర పాలక సంస్థ ఎదురుగా ఉన్న అంబేద్కర్ సర్కిల్ వద్ద నిర్వహించనున్నట్లు జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి తెలిపారు. ఈ జయంతి వేడుకలను రాష్ట్రోత్సవంగా అత్యంత ఘనంగా, గౌరవప్రదంగా నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ జయంతి కార్యక్రమంలో రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్, కలెక్టర్ కీర్తి చేకూరి, ఎమ్మెల్సీ సోము వీర్రాజు, సిటీ, రూరల్ ఎమ్మెల్యేలు ఆదిరెడ్డి శ్రీనివాస్, గోరంట్ల బుచ్చయ్య చౌదరి, రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణతో పాటు ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు, వివిధ సంఘాల ప్రతినిధులు పాల్గొననున్నారు. కావున జిల్లా ప్రజలు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా ఇన్చార్జి జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి ఎం సందీప్ తెలిపారు.

# మనసులో మాట చాలా బాగుంది

## మనసులో మాట దినపత్రికను ప్రారంభించిన డిప్యూటీ స్పీకర్ కనుమూరి రఘురామ కృష్ణంరాజు



భీమవరం, (మనసులో మాట) ఏప్రిల్ 13 : అనతి కాలంలోనే సంచలనం సృష్టించిన మనసులో మాట దినపత్రికను డిప్యూటీ స్పీకర్ ఉండి నియోజకవర్గ ఎమ్మెల్యే కనుమూరి రఘురాం కృష్ణంరాజు లాంచనంగా ప్రారంభించారు. ఈ పత్రిక చాలా బాగుందని, ప్రస్తుత పరిస్థితుల్లో ఇంతలా ప్రచురణ చేయడం చాలా గొప్ప విషయమని, ప్రస్తుతం ఉన్న ప్రధానపత్రికలతో పోటీ పడటం చాలా కష్టతరం అయినప్పటికీ ఇన్ని పేజీలతో ప్రచురణ చేయడం వే ఏప్రియాసులతో కూడినదని, వార్త ప్రియులకు ఇది ప్రారంభించడం ఆనందదాయకమని, దీనిని ప్రచురణ చేయడమే కాక రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు నియోజకవర్గాల ప్రజలకు చేరేలా చూసుకుని ప్రజల మన్ననలు పొందాలని అదేవిధంగా ప్రభుత్వం చేసే మంచి పనులను ప్రజల్లోకి తీసుకెళ్లడమే కాక ప్రజలకు అన్ని విధాల ఉపయోగపడే వార్తలను ప్రచురించడం వల్ల ప్రజలు అనేక ప్రయోజనాలు పొందుతారని, నిజాన్ని నిర్భయంగా ప్రచురించడంలో ఈ పత్రిక ముందుండాలని, ఇటుప్రజలకు, అటు అధికారులకు, పాలకులకు మధ్య వారిదల పత్రికలు పనిచేయాలని, ఈ పత్రికకు మంచి ఆదరణ లభించాలని, భవిష్యత్తులో మరింత వృద్ధి చెందాలని కోరుకుంటున్నాను అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలకోడేరు సొసైటీ బ్యాంక్ చైర్మన్ కొత్తపల్లి నాగరాజు, కుముదువల్లి మాజీ సర్పంచ్ వంశీ రాజు వాంద్రం మాజీ సర్పంచ్, తదితరులు పాల్గొని పత్రిక చాలా బాగుందని ప్రధాన పత్రికలకు దీటుగా దీన్ని ప్రచురించడం కష్టసాధ్యమైన కూడా యాజమాన్యం చేసిన కృషి అభినందనీయమని కొనియాడారు.

### స్వచ్ఛ ఆంధ్రస్వర్ణ ఆంధ్ర లక్ష్యంతో

# జిల్లాలో ఇంటింటి అవగాహనా కార్యక్రమాలు వేగవంతం

**-సాసా కార్యక్రమంలో సమగ్ర సమన్వయం అవసరం -సీఎం పర్యటనకు ముందు పనులు పూర్తి చేయాలి**

**-భూగర్భ జలాలు పెంచే విధంగా ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయడం పై అవగాహన కల్పించాలి -జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి**





**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఏప్రిల్ 13:** స్వచ్ఛ ఆంధ్రాస్వర్ణ ఆంధ్రా (సాసా) కార్యక్రమంలో భాగంగా జిల్లాలో ద్రవ, ఘన వ్యర్థాల నిర్వహణతో పాటు భూగర్భ జలాల స్థాయిని మెరుగుపరచే చర్యలపై విస్తృత స్థాయిలో ఇంటింటి ప్రచారం నిర్వహించి ప్రజల్లో అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ కలెక్టర్ కీర్తి చేకూరి ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ ఛాంబర్‌లో ఆర్ఎంసీ కమిషనర్ రాహుల్ మీనాతో కలిసి సాసా కార్యక్రమంపై సంబంధిత శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ సాసా కార్యక్రమంలో భాగంగా ఏప్రిల్ 18న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటన నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు నిర్ణీత గడువులోగా ఆయా పనులను పూర్తి చేయాలని స్పష్టం చేశారు. జిల్లాలో పొడి చెత్త, తడి చెత్త వేర్వేరుగా సేకరించే విధానంపై ప్రతి ఇంటికి అవగాహన కల్పించడంతో పాటు ప్రజలను స్వచ్ఛందంగా ఇందులో భాగస్వామ్యం చేయాలని సూచించారు. ప్రస్తుతం జిల్లాలో భూగర్భ జలాల సగటు స్థాయి 21 మీటర్ల దిగువన ఉందని, నీటి సంరక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని చెప్పారు. జిల్లాలోని అన్ని గ్రామాల్లో ఓడీఎఫ్ గ్రామాలుగా ప్రకటించేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ప్రతి ఇంటిలో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకునేలా ప్రజలకు మార్గనిర్దేశం చేయాలని, వర్షపు నీటి సంరక్షణ పద్ధతులపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ కీర్తి చేకూరి ఆదేశించారు. అదే విధంగా, ఈ నెల 18న మూడవ శనివారం నిడదవోలు పట్టణంలో ముఖ్యమంత్రి పర్యటన దృష్ట్యా, గ్రామీణ ప్రాంతాల్లో జిల్లా గ్రామ పంచాయతీ అధికారి, పట్టణ ప్రాంతాల్లో మున్సిపల్ కమిషనర్లు నోడల్ అధికారులుగా వ్యవహరించి అన్ని శాఖల సమన్వయంతో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. నిడదవోలు పట్టణాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు సమగ్ర ప్రణాళికలు సిద్ధం చేసి అమలు చేయాలని, మెప్మా, డీఆర్‌డీఏ, విద్యా శాఖ, ఐసీడీఎస్, పంచాయతీ రాజ్, రెవెన్యూ తదితర శాఖలు పరస్పర సమన్వయం చేసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ రాహుల్ గాంధీ, సీపీవో ఎల్ అప్పలకొండ, డీవీపీవో వీ శాంతామణి, డీఎస్ఈవో కే వాసుదేవరావు, డీపీటీఓ వైవీఎస్ మూర్తి, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి కేవీఎన్ జ్యోతి, డీఎల్డీఓలు పీ వీణాదేవి, ఏ స్లివా రెడ్డి, ఐసీడీఎస్ పీడీ టీ శ్రీదేవి, డీఎంహెచ్వో డాక్టర్ కే వెంకటేశ్వరరావు, హౌసింగ్ పీడీ నాతి బుజ్జి, డివిజన్ గ్రామ పంచాయతీ అధికారులు పాల్గొన్నారు.

# మధ్య వ్యాపారులకు పంట.. పండించిన రైతుకు శాపం

– మొదటి పేజీ తరువాయి టన్నులు మొక్క జొన్న మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేయడం జరిగిందని నాగిరెడ్డి గుర్తు చేశారు. జరిగిన ఖరీఫ్ లో కూడా మొక్క జొన్న ధరలు పడిపోతే తెలంగాణలో రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలు చేసినది. ఈ రబీలో కూడా తెలంగాణా, కర్ణాటక, ఉత్తర ప్రదేశ్ లో కూడా కనీస మద్దత్తు ధర కు కొనుగోలు చేస్తున్నట్లు తెలుస్తోంది. గుజరాత్ లో రబీ మార్కెటింగ్ సీజన్ మే నుండి మొదలవుతుంది, అప్పుడు ఆ ప్రభుత్వం కూడా కొనుగోలు ప్రణాళిక సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంది.

**కానీ మన రాష్ట్రంలో ఆ ఆలోచనే చెయ్యటంలా..**

ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల తెరవక పోవడం మూలంగా సరైన మద్దతు లేకపోవడం వల్ల రైతులు డిస్ట్రెస్ సేల్‌కు అమ్ము తున్నారు. చాలా పంట నష్టానికే రైతులు అమ్మేసుకున్నారని నాగిరెడ్డి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఏ మాత్రం పట్టించు కోకుండా కేంద్రానికి ఒక లేఖ రాశాం అని చేతులు దులుపు కోవడం రైతాంగాన్ని పూర్తిగా అన్యాయం చెయ్యడమేనని నాగిరెడ్డి వ్యాఖ్యానించారు.

ఈ అమ్మకం ధరలతో ఒక్క మొక్క జొన్న రైతులే రూ.2500 కోట్ల నుండి రూ.3000 కోట్లు నష్ట పోతారు.

**రైతుల ప్రధాన డిమాండ్లు..నెర వేర్చే ప్రయత్నం ఏ మాత్రం చెయ్యని రాష్ట్ర ప్రభుత్వం..**

మొక్కజొన్నకు ఎంఎస్పీ (రూ.2400లు) ప్రకారం వెంటనే కొనుగోలు చేయాలని,

ప్రతి మండలంలో ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని ఎంవీఎస్ నాగిరెడ్డి డిమాండు చేస్తున్నారు. మధ్యవర్తుల దోపిడీని అరికట్టాలని, అకాల వర్షాలకు, గాలి వానలకు నష్టపోయిన రైతులకు పరిహారం ప్రకటించాలన్నారు.

ఈ డిమాండ్ల పై ప్రభుత్వం ఏమాత్రం చర్యలు తీసుకోలేదని నాగిరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. మొక్క జొన్న రైతుల పరిస్థితి మరింత దారుణంగా మారే ప్రమాదం ఉందని, అయినా ప్రభుత్వం నిద్ర నటిస్తోందని విమర్శించారు. దీనిపై ప్రభుత్వం క్షేత్ర స్థాయి వాస్తవ విషయాల పై దృష్టి పెట్టవలసినదిగా, అలానే వెంటనే స్పందించి రైతులకు న్యాయం జరిగేలా చర్యలు చేపట్టాలని ఒక రైతు ప్రతినిధి గా తాను డిమాండు చేస్తున్నానని వైఎస్సార్ సీపీ ప్రధాన కార్యదర్శి, ఏపీ రాష్ట్ర వ్యవసాయ మిషన్ మాజీ వైస్ చైర్మన్ ఎంవీఎస్ నాగిరెడ్డి తెలిపారు.



## నేటి నుంచి అగ్నిమాపక వారోత్సవాలు

**- సహాయ జిల్లా అగ్నిమాపక అధికారి పేరూరి శ్రీనివాస్**

**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఏప్రిల్ 13:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తు, అగ్నిమాపక సేవల శాఖ సంయుక్త ఆధ్వర్యంలో నేటి (మంగళవారం) నుండి అగ్నిమాపక వారోత్సవాలు నిర్వహిస్తున్నట్టు సహాయ జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి పేరూరి శ్రీనివాస్ తెలిపారు. సోమవారం ఆయన కార్యాలయంలో 'మనసులో మాట' పత్రికను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పీ శ్రీనివాస్ మాట్లాడుతూ అగ్నిమాపక వారోత్సవ వివరాలను తెలియజేశారు. ఈ వారోత్సవాలు ఈ నెల 14 నుండి 20వ తేదీ వరకూ వారం రోజుల పాటు నిర్వహిస్తామన్నారు. 1944వ సంవత్సరం ఏప్రిల్ 14న బొంబాయి ఓడరేవులో ఆయుధాలు గన్ పౌడర్ కల్గిన "ఫోర్ట్ స్ట్రైకింగ్" నౌకలో అగ్నిప్రమాదం సంభవించి ప్రేలిపోయి హార్బర్‌లో ఉన్న అనేక నౌకలకు, ఇతర బిల్డింగ్ లకు అగ్నిప్రమాదం సంభవించిందన్నారు. ఆ ప్రమాదంలో 336 మంది ప్రజలతో 66 మంది అగ్నిమాపక సిబ్బంది చనిపోయారని, 87 మంది అగ్నిమాపక సిబ్బందికి శరీరం తీవ్రంగా కాలిందని..వారి సంస్మరణార్థం, ప్రజలకు అగ్నిప్రమాదాల నివారణ చర్యలు తెలియజేసేందుకు ప్రతి సంవత్సరం ఏప్రిల్ 14 నుంచి 20 వరకూ అగ్నిమాపక వారోత్సవాలు దేశ వ్యాప్తంగా నిర్వహిస్తున్నట్టు అగ్నిమాపక శాఖ అధికారి పేరూరి శ్రీనివాస్ తెలిపారు.

**మనసులో మాట పత్రిక దినదినాభివృద్ధి చెందాలి...**

నూతనంగా వెలువడుతున్న 'మనసులో మాట' దినదినాభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. మంచి వార్తలు, ప్రజా సమస్యలపై వార్తలు ప్రచురించడంతో పాటు వాటి పరిష్కారానికి కృషి చేసేలా ప్రయత్నిస్తే మంచి గుర్తింపు వస్తుందన్నారు.

## పోలీసు పీజీఆర్ఎస్ లో 43 అర్జీలు



**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఏప్రిల్ 13:** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న "ప్రజా సమస్యల పరిష్కార వేదిక "పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం", (పీజీఆర్ఎస్) కార్యక్రమాన్ని తూర్పు గోదావరి జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించారు. జిల్లా ఎస్పీ డీ నరసింహ కిషోర్ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుంచి వివిధ రకాల అర్జీలను స్వీకరించి వారి కష్టాలను, బాధలను స్వయంగా అడిగి తెలుసుకుని, వెనువెంటనే నేరుగా సంబంధిత స్టేషన్ పోలీసు అధికారులతో ఫోన్లో మాట్లాడి ఫిర్యాది దారుల సమస్యలను చట్ట పరిధిలో పరిష్కరించారు. సత్వరమే న్యాయం చేయవలసినదిగా ఉత్తర్వులు ఇచ్చారు. ఈ పోలీసు "పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రసెల్ సిస్టం" కార్యక్రమానికి 43 ఫిర్యాదులు అందాయి. వీటిలో సివిల్ కేసులు, కుటుంబ సమస్యల గురించి, చీటింగ్ కేసులు, కొట్లాట కేసులు, ఇతర కేసులకు సంబంధించిన ఫిర్యాదులు ఉన్నాయి.

## పత్రికా ప్రపంచంలో సంచలనం సృష్టించాలి

# మనసులో మాట పత్రిక

**- పలువురు ప్రముఖుల మనసులో మాట**





**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఏప్రిల్ 13:** పత్రికా ప్రపంచంలో 'మనసులో మాట' సంచలనం సృష్టించాలి.. కొత్త ఒరవడికి నాంది పలకాలని రాజమహేంద్రవరం నగరంలోని పలువురు రాజకీయ నాయకులు, అధికారులు తమ 'మనసులో మాట'ను వ్యక్తం చేశారు. సోమవారం సంచలనాల 'మనసులో మాట' ముద్రణా పత్రికగా పలువుర్ని పలకరించింది. పత్రికను ఆసాంతం చూసిన రాజకీయ ప్రతినిధులు, అధికారులు "సూపర్ పత్రిక" అనకుండా ఉండలేకపోయారు. ఒక్క మెయిన్ పేజీలే కాకుండా ఉభయ తెలుగు రాష్ట్రాల వార్తలతో టాబ్లాయిడ్స్ విడివిడిగా జతచేసి ఇవ్వడమనేది సాధారణ విషయం కాదన్నారు. ప్రింటింగ్ పేపర్ అంటే ఆదరణ కోల్పోతున్న ప్రస్తుత తరుణంలో దిన పత్రికను కొత్తగా ముస్తాబు చేసి..సరికొత్త ఆలోచనలతో..ఏ పాఠకుడికి ఏమేమీ కావాలో వాటన్నిటినీ అందివ్వడంలో 'మనసులో మాట' పత్రికా యాజమాన్యం సమకూర్చి ఇవ్వడం నిజంగా అభినందించదగ్గ విషయమని అన్నారు. ఇన్నాళ్ళకు అన్ని హంగులతో అన్ని మేళవింపులతో..చక్కని పత్రిక 'మనసులో మాట' ఉభయ తెలుగు రాష్ట్రాల ప్రజల ఆదరణ పొందగలదనే నమ్మకాన్ని వారు వ్యక్తం చేశారు. చాలా అతి స్వల్ప కాలంలోనే ప్రముఖ పత్రికల సరసన చేరినా ఆశ్చర్యం లేదన్నారు. 'మనసులో మాట' అన్ని వర్గాల ప్రజల హృదయాలలో స్థానం సంపాదించగలదనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. పత్రిక అధినేత కంచర్ల అచ్యుతరావుకు ఆల్ ది బెస్ట్ చెప్పారు.

**ఇది ఒక సాహసమే: రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల..**

ఒక పత్రికను నడపటం అంటే ఈ రోజుల్లో మాటలేమీ కాదని..ఆసక్తి, పట్టుదల ఎంతో అవసరం. 'మనసులో మాట' పత్రిక పేజీల పరంగా ఎంత బరువు ఉందో..వార్తల పరంగా అంత విలువ కూడా ఉందన్నారు. ఇటీవల కాలంలోనే కాదు..మునుపెన్నడూ ఇటువంటి పత్రిక చూడలేదు. ఉభయ తెలుగు రాష్ట్రాలలోని వార్తలను టాబ్లాయిడ్ రూపంలో దేనికి దానికి విడివిడిగా ఇవ్వటం సాధారణ విషయం కాదు. పేపర్ చూసేందుకు, వార్తలు చదివేందుకు ఆసక్తిగా కనిపిస్తోంది. పత్రికా యాజమాన్యానికి శుభాభినందనలు.

**బాగుంది.. చాలా బాగుంది: ఎమ్మెల్సీ సోము వీర్రాజు**

మనసులో మాట పత్రిక బాగుంది.. చాలా బాగుంది. ప్రతీ పేజీలో ఎన్నెన్నో సరికొత్త సమాచారాలు. బోర్ కొట్టడం లేదు. ఒకవైపు స్థానిక వార్తలతో పాటు..మరో వైపు రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ వార్తలను మెయిన్ పేజీల ద్వారా ఇవ్వటం హర్షణీయం. రాను రాను మరింత సరికొత్తగా కనిపిస్తుందని భావిస్తున్నాను. అన్ని వర్గాల పాఠకుల అభిరుచులకు తగ్గట్టుగా 'మనసులో మాట' పత్రిక ఉంది.

**పార్టీలకు అతీతంగా.. వార్తలే ప్రధానంగా: మార్గాని నాగేశ్వరరావు (ఉభయ తెలుగు రాష్ట్రాల బీసీ జేఏసీ చైర్మన్)**

పేపర్ ను పూర్తిగా పరిశీలించా. ఏ ఒక్క రాజకీయ పార్టీకి అనుకూలంగా కాకుండా.. అన్ని పార్టీల వార్తలకు ప్రాధాన్యం ఇవ్వడం హర్షణీయం. దిన పత్రిక అంటే అలానే ఉండాలి. అప్పుడే ఆ పత్రికకు విలువ ఉంటుంది. పేపర్ చాలా బాగుంది. అనతి కాలంలోనే ఈ పత్రిక పాఠకుల మనసు చూరగొంటుంది..నో డౌట్..ఆల్ ది బెస్ట్.

**వార్తలలో నిబద్ధత ముఖ్యం: జనసేన నేత అత్తి సత్యనారాయణ (అనుశ్రీ)**

గత కొద్దికాలంగా 'మనసులో మాట' పత్రిక పీడీఎఫ్ చూస్తున్నా. వార్తలు ఆసక్తికరంగా ఉండటంతో పాటు..సమాజానికి అవసరమైన వార్తలు ఉంటున్నాయి. ఇప్పుడు ప్రింటింగ్ అయి..అనునిత్యం వెలువడేలా పత్రికాధిపతి కంచర్ల అచ్యుతరావు కష్టపడటం..వింటుంటే ఆశ్చర్యం వేస్తోంది. ఆయన కష్టానికి తగ్గ ప్రతిఫలం..పత్రిక సక్సెస్ రూపంలో వరించాలని ఆకాంక్షిస్తున్నా. కష్టపడటం వేరు..ఒక సంకల్పంతో ఒక ఆశయంతో పత్రిక, ఛానల్స్ నిర్వహించటం అంటే పెద్ద సాహసమే. దానికి గుండె ధైర్యం ఉండాలి. తప్పకుండా 'మనసులో మాట' విజయవంతం కావాలనేది నా ఆకాంక్ష. ఆల్ ది బెస్ట్ చెబుతున్నా.

**జర్నలిజం విలువలను పెంపొందించే పత్రికలు రావాలి: ఆర్పీసీ వ్యవస్థాపక అధ్యక్షుడు మేడా శ్రీనివాస్**

జర్నలిజం విలువలు కనుమరుగవుతున్న నేటి రోజుల్లో మంచి పత్రికలు రావాలి..జర్నలిజానికి ఊపిరి పోయాలి. భ్రష్టుపట్టి జర్నలిజం విలువలు వలువలు వదులుతున్న తరుణంలో..'మనసులో మాట' పత్రికతో కొత్త ఆశలు చిగురిస్తున్నాయి. సమాజంలో రాజ్యమేలుతున్న జాడ్యాన్ని తుదముట్టించటానికి ఇటువంటి పత్రికలు మరిన్ని రావాలి. మనసులో మాట జర్నలిజానికి సరికొత్త నిర్వచనం ఇవ్వగలదనే అనుకుంటున్నా. పత్రికా యాజమాన్యానికి నా హృదయపూర్వక శుభాకాంక్షలు.

**వాస్తవాలను చెప్పే పత్రిక ఎప్పుడూ సజీవంగా ఉంటుంది: టీడీపీ నేత డాక్టర్ జీ రవిరామ్ కిరణ్..**

నీతి, నిజాయితీ, నిబద్ధతతో వాస్తవాలను ప్రజలకు, ప్రభుత్వానికి తెలియజేసే పత్రిక పది కాలాల పాటు ప్రజల హృదయాలలో నిలుస్తుంది. పత్రిక సమస్యల పరిష్కార వేదికగా ఉండాలి. జర్నలిస్టు విలువలు పెంచేదిగా ఉండాలి. పది మంది మంచినీ కోరేదిగా ఉండాలి. స్వార్థం కోసం కాకుండా సమాజ హితం కోరేదిగా పత్రిక ఉండాలనేది నా 'మనసులో మాట'.









# అగ్నిసాక్షిగా తాళి కట్టిన భర్తే భార్యను కత్తితో గొంతు కోసి హత మార్చాడు





**సీతానగరం/రాజమహేంద్రవరం (మనసులో మాట), ఏప్రిల్ 13:** రఘుదేవపురం గ్రామం చింతాలమ్మ తల్లి గుడి సమీపంలో కోట నూకయ్య (75) అనే వ్యక్తి మధ్యాహ్నం 2:30 గంటల ప్రాంతంలో తన భార్య అయిన కోట సుబ్బలక్ష్మి (70)ని కత్తితో గొంతు కోసి హతమార్చాడు. అనంతరం నూకయ్య ఆత్మహత్య చేసుకోవడానికి ప్రయత్నించగా స్థానికులు చూసి గాయపడిన ఆ వ్యక్తిని రాజమహేంద్రవరం హాస్పటల్ కు తరలించారు. విషయాన్ని తెలుసుకున్న పోలీసులు సీఐ ఎస్ వీవీఎస్ మూర్తి, ఎస్ఐ బీ వినయ్ ప్రతాప్ ఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు చేపట్టారు. స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. మార్చి నెల 28న కోట నూకయ్య కుమారుడైన కోట శ్రీను గుండె సంబంధిత ఆరోగ్యంతో మరణించడం జరిగిందని దాంతో ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతున్నాయని, తన కోడలిని మనవరాళ్ళను పోషించలేని సందర్భం ఎదురవుతుందని.. చూసేవారు లేక భార్యాభర్తలు ఇద్దరూ ఆత్మహత్య చేసుకోవడానికి ప్రయత్నించి ఉండవచ్చునని స్థానికులు తెలిపారు. మరణించిన కోట సుబ్బలక్ష్మిని పంచనామా జరిపి వైద్య పరీక్షల నిమిత్తం రాజమహేంద్రవరం ప్రభుత్వ హాస్పిటల్ కి తరలించడం జరిగిందని పోలీసులు తెలిపారు. కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నామని సీఐ మూర్తి విలేకరులకు తెలిపారు. ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించిన కోట నూకయ్య రాజమహేంద్రవరం హాస్పటల్ నందు వైద్య సేవలు పొందుతున్నాడని ప్రస్తుతం బాగానే ఉన్నాడని పోలీసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు పోలీసు సిబ్బంది, క్యూస్ టీం, ఇంటెలిజెన్స్ పోలీసులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయ సాధనే బీజేపీ ధ్యేయం

**- కులమతాలకు అతీతంగా జయంతి వేడుకలు జరపాలి - బీజేపీ జిల్లా కార్యదర్శి స్వామి సూర్య కిరణ్**



**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఏప్రిల్ 13:** భారత రాజ్యాంగ శిల్పి, నవభారత నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకుని బీజేపీ జిల్లా సెక్రెటరీ స్వామి సూర్య కిరణ్ జిల్లా ప్రజలకు, పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ వేడుకలు కేవలం ఉత్సవాలుగా కాకుండా, ఆయన ఆశయాలను పునరంకితం చేసుకునే సందర్భం కావాలని ఆయన ఆకాంక్షించారు.

**విశ్వమానవుడు అంబేద్కర్:**

"బాబా సాహెబ్ కేవలం ఒక వర్గానికి చెందిన వారు కాదు, ఆయన ప్రపంచం గర్వించదగ్గ మేధావి. కుల మత భేదాలు లేని సమాజాన్ని ఆయన కలగన్నారని, ఆ స్వప్నాన్ని సాకారం చేసేందుకు ప్రతి ఒక్కరూ తమ ఇంటి దగ్గరలోని అంబేడ్కర్ విగ్రహాలకు లేదా చిత్రపటాలకు ఘన నివాళులు అర్పించాలని కోరారు.

**అణగారిన వర్గాల ఆశాజ్యోతి:**

అణచివేతకు గురైన వర్గాలకు, మహిళలకు చట్ట సభల్లో, సమాజంలో గౌరవం దక్కిందంటే అది అంబేడ్కర్ రాసిన రాజ్యాంగం వల్లేనని ఆయన స్పష్టం చేశారు.

**విద్యతోనే సాధికారత..**

"చదువుకో, సమీకరించుకో, పోరాడు" అనే అంబేడ్కర్ నినాదాన్ని స్ఫూర్తిగా తీసుకుని, పేద విద్యార్థుల ఉన్నత చదువులకు ప్రతి ఒక్కరూ తోడ్పాటు అందించాలని సూచించారు.

**బిజెపి నిబద్ధత..**

అంబేడ్కర్ కలలు గన్న అంత్యోదయ (చివరి వరుసలో ఉన్న వ్యక్తికి కూడా ఫలాలు అందడం) లక్ష్యం కోసం ప్రధాని మోదీ నాయకత్వంలోని ప్రభుత్వం కృషి చేస్తోందని, పంచతీర్థాల అభివృద్ధి ద్వారా బీజేపీ ప్రభుత్వం బాబా సాహెబ్‌కు తగిన గౌరవం ఇచ్చిందన్నారు.

**ముఖ్య విన్నపం..**

"ఈ జయంతి రోజున మనమందరం విభేదాలను వీడి, భారతీయులమనే భావనతో ఏకం కావాలి. ప్రతి గ్రామంలోని రచ్చబండల దగ్గర, కూడళ్లలో ఉన్న బాబా సాహెబ్ విగ్రహాలను పూలమాలలతో అలంకరించి, ఆయన గొప్పతనాన్ని భావితరాలకు చాటి చెప్పాలి." అని స్వామి సూర్య కిరణ్ కోరారు. ఈ జయంతి వేడుకల్లో యువత, మేధావులు, దళిత, వెనుకబడిన, అగ్రవర్ణాల వారు అనే తేడా లేకుండా అందరూ స్వచ్ఛందంగా పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# ఇసుక దందా అరాచకాలు అరికట్టాలి

**- మల్లయ్య పేట ప్రజలకు ప్రాణ రక్షణ కల్పించాలి - అనుమతి లేని ర్యాంపుల నుండి ఇసుక రవాణా జరగకుండా చర్యలు తీసుకోవాలి**

**- ఇసుక లారీలు వల్ల ఇబ్బందులు పడుతున్న మల్లయ్య పేట ప్రజలకు వైసీపీ అండగా ఉంటాం**

**- మల్లయ్యపేట ప్రాంతంలో ఇసుక రవాణా వల్ల ప్రజలకు కలుగుతున్న ఇబ్బందులపై స్థానిక ప్రజలతో కలసి జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం సమర్పించిన వైసీపీ నాయకులు**



**రాజమహేంద్రవరం (మనసులో మాట) ఏప్రిల్ 13:** రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు అండదండలతో జరుగుతున్న ఇసుక దందా అరాచకాలు అరికట్టాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడు పీతా రామకృష్ణ, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు మార్తి లక్ష్మి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మార్గాని సురేష్ లు డిమాండు చేశారు. సోమవారం రాజమండ్రి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో తూర్పు గోదావరి జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరికి ఇసుక లారీలు వలన మల్లయ్య పేట ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడు పీతా రామకృష్ణ మాట్లాడుతూ మల్లయ్య పేట ప్రజలు హెవీ రోడ్డుతో వెళుతున్న ఇసుక లారీలు వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. మల్లయ్యపేట ప్రాంతంలో ఇసుక రవాణా వాహనాలు తగిన జాగ్రత్తలు (టార్పాలిన్ కవర్లు) లేకుండా వెళుతుండటం వల్ల రోడ్లపై ఇసుక పడుతూ ప్రజలకు, వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయని అన్నారు. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు ధూళి, దుమ్ము కారణంగా ఊపిరితిత్తుల సంబంధిత సమస్యలు ఎదుర్కొంటున్నారని వివరించారు. పేపర్ మిల్లు, మల్లయ్య పేట రోడ్డుపై ఇసుక లారీల అక్రమ రవాణాను ఆపాలని డిమాండు చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సీపీ సీనియర్ నాయకులు మార్తి నాగేశ్వరావు, వైసీపీ జిల్లా సెక్రెటరీ శ్యామ్, వైసీపీ వార్డ్ ఇంచార్జి మునీశ్వరరావు, వైసిపి నాయకులు బసరు పోయిన విజయశంకర్, వంగల మహాలక్ష్మి , మట్టయ్య , బత్తిన దుర్గ రావు, మొగలపు క్రాంతి కుమార్, సంతోష్, పండు, హరీష్, సతీష్, సురేంద్ర, సీహెచ్ దుర్గ, రాజేష్, సాయి, కడవల వాసు, వనం రాంబాబు, పీత సతీష్ పాల్గొన్నారు.



# ఆ రోడ్డుపై ప్రయాణం భయం

**కొత్తపేట (మనసులో మాట )ఏప్రిల్13..** ఆత్రేయపురం, బొబ్బలంక రోడ్డుపై ఎండిన చెట్లు అకస్మాత్తుగా విరిగిపడటంతో ప్రయాణికులకు, వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. పులిదిండి ఉచ్చిలి గ్రామాల మధ్యలో ప్రధాన రహదారిపై ఎండిన చెట్టు విరిగి రోడ్డుపై పెరిగిబడింది. ఆ సమయంలో రోడ్డుపై వాహనం లేకపోవడంతో ప్రమాదం తప్పింది. సంబంధిత అధికారులు ఎండిన చెట్లు తొలగించి ప్రమాదం నివారించాలని ప్రయాణికులు కోరుతున్నారు. శనివారం అధిక సంఖ్యలో వాహనదారులు ఈ రోడ్డుపై వాడపల్లి ఆలయానికి వెళుతూ ఉంటారు.

**వివరణ:** ఇరిగేషన్ అధికారి మాధవ్ ను వివరణ అడగా వెంటనే తొలగిస్తామని రోడ్డు పక్కన ఎండిన చెట్లు, కొమ్మలు తొలగిస్తామని తెలిపారు.

# విద్యార్థుల కోసం కుర్చీలు బహుకరణ



**పెద్దాపురం (మనసులో మాట) ఏప్రిల్ 13;** పెద్దాపురంలో యాసాలపు సూర్యారావు భవనంలో నిరంతరం జరిగే కార్యక్రమాల నిర్వహణ నిమిత్తం, విద్యార్థుల కోసం మిషన్ అన్నపూర్ణ దేవత రాజేష్ కుమార్ ఆధ్వర్యంలో సోమవారం 50 కుర్చీలను విరాళంగా అందించారు. జన విజ్ఞాన వేదిక, యుటిఎఫ్ రాష్ట్ర నేత ప్రభాకర్ వర్మ మాట్లాడుతూ నిరంతర సేవల కోసం యువత కృషి చేయాలని కోరారు. మన పెద్దాపురం ఫేస్బుక్ ఎడ్మిన్ పెదిరెడ్డి నరేష్ మాట్లాడుతూ సామాజిక సంక్షేమానికి నిరంతరం అండగా ఉంటామన్నారు. మిషన్ దేవతా రాజేష్ మాట్లాడుతూ ఉచిత పాలిటెక్ శిక్షణ అందించడం అభినందనీయమని, దాతల సహకారంతో ఏర్పాటు చేసిన కుర్చీలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు నెక్కల అంజలి, తేజ, పవన్, ఊట అంజలి, సందీప్, కమిటీ సభ్యులు ఎస్ శ్రీనివాస్, గడిగట్ల సత్తిబాబు, కూనిరెడ్డి అప్పన్న, గూనూరి రమణ, డి.సత్యనారాయణ క్రాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఎక్సైజ్ ఈఎస్ గా రామకృష్ణ బాధ్యతలు



**అమలాపురం ( మనసులోమాట) ఏప్రిల్ 13:** డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎక్సైజ్ ఈఎస్ గా కె రామకృష్ణ సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఆయన సామర్లకోట ఐఎంఎఫ్ఎల్ డిపో మేనేజర్ గా పనిచేస్తున్నారు. ఆయనను ప్రభుత్వం ఎక్సైజ్ ఈఎస్ గా అదనపు బాధ్యతలు అప్పగించడంతో ఆయన సోమవారం విధుల్లో చేరారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది ఆయనకు స్వాగతం పలికి పూల బొకెలు అందించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ మద్యం షాపుల్లో ప్రభుత్వం నిర్ణహించిన ఎంఆర్పి రేట్లు కంటే ఎక్కువ ధరలకు అమ్మితే కఠిన చర్యలు తప్పవని మద్యంషాపుల నిర్వాహకులను హెచ్చరించారు.



### బాధితుల సమస్యలకు

# సత్వర న్యాయం చేస్తాం

### - జిల్లా ఎస్.పి రాహుల్ మీనా

**అమలాపురం( మనసులోమాట) ఏప్రిల్13:** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ప్రజల ఫిర్యాదులను స్వీకరించి, వాటికి సత్వర పరిష్కారం చూపే లక్ష్యంతో జిల్లా పోలీస్ కార్యాలయంనందు "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమం నిర్వహించబడుతుందని జిల్లా ఎస్.పి. రాహుల్ మీనా తెలిపారు. సోమవారం పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన జిల్లా ప్రజా పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా ఎస్పీ, అదనపు ఎస్.పి. ఏ.వి.ఆర్.పి.బి. ప్రసాద్ లు బాధితుల నుండి అర్జీలను స్వీకరించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన బాధితులతో ఎస్.పి. ముఖాముఖిగా మాట్లాడారు. వారి సమస్యలను విని, ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మొత్తం 24 ఫిర్యాదులు నమోదయ్యాయియని. వీటిలో ప్రధానంగా భూ వివాదాలు, కుటుంబ కలహాలు, ఆస్తి తగాదాలు సివిల్ సంబంధిత సమస్యలు ఉన్నాయన్నారు. అందిన ఫిర్యాదులను తక్షణమే సంబంధిత పోలీస్ స్టేషన్లకు పంపిస్తూ, క్షేత్రస్థాయిలో నిష్పక్షపాతంగా విచారణ జరపాలని ఎస్.పి. అధికారులను ఆదేశించారు. చట్టపరిధిలో బాధితులకు త్వరితగతిన న్యాయం జరిగేలా చూడాలని, పెండింగ్‌లో ఉన్న అర్జీలను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. పోలీసు వ్యవస్థపై ప్రజలకు పూర్తి నమ్మకం ఉండాలని, ప్రతి ఫిర్యాదును అత్యంత పారదర్శకంగా, జాప్యం లేకుండా పరిష్కరిస్తామని ఈ సందర్భంగా ఎస్.పి. గారు బాధితులకు భరోసా ఇచ్చారు.

### కే.జీ.ఆర్.ఎల్ కాలేజ్ ఆఫ్ ఫార్మసీలో

# అంబేద్కర్ జయంతి



భీమవరం, (మనసులో మాట) ఏప్రిల్ 13 : కే.జీ.ఆర్.ఎల్ కాలేజ్ ఆఫ్ ఫార్మసీలో డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా ఈరోజు ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కాలేజ్ డైరెక్టర్ డా. కవల నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ డా. కవల నాగేశ్వరరావు మాట్లాడుతూ, భారత రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్ సేవలను స్మరించుకున్నారు. సమాజంలో సమానత్వం, న్యాయం, విద్యా ప్రాముఖ్యత గురించి అంబేద్కర్ చెప్పిన సందేశాలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని సూచించారు. విద్యార్థులు అంబేద్కర్ ఆశయాలను అనుసరించి సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొని అంబేద్కర్ కి ఘన నివాళులు అర్పించారు.

ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డా. కవల నాగేశ్వరరావు , ప్రిన్సిపాల్ డా.డి.రాఘవ, వైస్ ప్రిన్సిపాల్ డా.కె.నిర్మలా అధ్యాపకులు మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కృష్ణ బలిజ 14వ మహాసభలో పాల్గొన్న కృష్ణ బలిజ కార్పొరేషన్ చైర్మన్ త్రిమూర్తులు




**భీమవరం, (మనసులో మాట) ఏప్రిల్ 13 :** ఒంగోలులో జరిగిన కృష్ణ బలిజ 14వ మహాసభలో రాష్ట్ర కృష్ణ బలిజ పూసల కార్పొరేషన్ చైర్మన్ గంటా త్రిమూర్తులు పాల్గొని మాట్లాడారు. కృష్ణ బలిజ సమాజం ఎదుర్కొంటున్న సామాజిక, ఆర్థిక సమస్యలను ప్రభుత్వం పరిష్కరించి సమగ్ర అభివృద్ధి కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని రాష్ట్ర కృష్ణ బలిజ పూసల కార్పొరేషన్ చైర్మన్ గంటా త్రిమూర్తులు విజ్ఞప్తి చేశారు. సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ లకు పలు సమస్యలపై వినతిపత్రాలను సమర్పించినట్లు త్రిమూర్తులు తెలిపారు. ఈ వినతిపత్రంలో కృష్ణ బలిజ సమాజాన్ని ప్రస్తుతం ఉన్న దీజ–ఐ వర్గం నుండి దీజ–ూా వర్గంలోకి మార్చాలని కోరారు. ఈ మార్పు ద్వారా సమాజానికి విద్య, ఉపాధి, ప్రభుత్వ పథకాలలో మరింత ప్రాధాన్యత అవకాశాలు లభిస్తాయని వివరించారు. కులవృత్తి లేకపోవడం వల్ల సమాజం ఆర్థికంగా వెనుకబడుతున్నందున, వారికి ఉపాధి అవకాశాలు పెంచే విధంగా ప్రత్యేక ఆర్థిక నిధులు, కార్పొరేషన్ ద్వారా రుణాలు, శిక్షణా కార్యక్రమాలు కల్పించాలని ముఖ్యమంత్రి, మంత్రిని కోరినట్లు త్రిమూర్తులు తెలిపారు. సంఘ ఐక్యత అత్యంత ముఖ్యమని, ప్రతి సభ్యుడు ముందుకు వచ్చి తమ హక్కుల సాధన కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ మహాసభలో రాష్ట్రవ్యాప్తంగా వచ్చిన సంఘ నాయకులు, పెద్దలు, యువత పెద్ద ఎత్తున పాల్గొని తమ మద్దతు తెలిపారు. ముఖ్య అతిథిలుగా ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్, చీరాల ఎమ్మెల్యే ఎం మాలకొండయ్య యాదవ్ , కృష్ణ బలిజ గౌరవ అధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర్లు, రాష్ట్ర అధ్యక్షులు తీర్లుక శ్రీనివాసరావు, గడ్డం రాధాకృష్ణ, బత్తుల అనిల్, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు అన్నం శివ రాఘవయ్య తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన జిల్లా టిడిపి అధ్యక్షుడు జ్యోతుల నవీన్



**జగ్గంపేట (మనసులో మాట) ఏప్రియల్ 13..** జగ్గంపేట నియోజకవర్గంలోని 104 మంది లబ్ధిదారులకు 60 లక్షల రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కులను సోమవారం రావులమ్మ నగర్ లోని తన క్యాంపు కార్యాల యంలో కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షుడు జగ్గంపేట నియోజకవర్గం అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల నవీన్ లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. ఈసందర్భంగా జగ్గంపేట మండల టిడిపి అధ్యక్షుడు జీను మణిబాబు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జ్యోతుల నవీన్ మాట్లాడుతూ.. ఆపదలో ఉన్నవారికి అండగా సీఎం చంద్ర బాబు నాయుడు నిలిచారని పేర్కొంటూ ధన్యవాదాలు తెలి పారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందన్నారు. కులం మతం చూడకుండా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు తీసుకువస్తున్నారని ముఖ్యంగా నాయకులు గ్రామాల్లో ఎవరికైనా అనారోగ్యం బారిన పడిన వారిని పరామర్శించి వారికి ముఖ్యమంత్రి సహాయనిధి గురించి తెలియజేయాలని అదేవిధంగా చెక్కులు తీసుకున్న లబ్ధిదారులు గ్రామాల్లో తిరిగి ముఖ్యమంత్రి సహాయనిధి పథకం గురించి తెలియజేయాలని ఆయన అన్నారు. జగ్గంపేట నియోజకవర్గంలో 541 మందికి దాదాపు 15 కోట్ల 50 లక్షల రూపాయలు ఇప్పటివరకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా పేదలకు లబ్ధి చేకూర్చామని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అడపా భరత్, ఎస్వీఎస్ అప్పలరాజు, కోర్పు సాయి తేజ, జీను మణిబాబు, పోతుల మోహనరావు, కొత్త కొండబాబు, పిల్లా చంటిబాబు, కందుల చిట్టిబాబు, రేఖ బుల్లి రాజు, బుర్రి సత్తిబాబు, దేవరపల్లి మూర్తి, పాంద్రంగి రాంబాబు, కన్నబాబు, ఉంగరాల రాము, కుంచే రాజా, జాస్తి వసంత్, బొల్లం రెడ్డి రామకృష్ణ, ముసిరెడ్డి నాగేశ్వరరావు, ఉప్పలపాటి బుల్లెబ్బు పాఠం శెట్టి రవి, య ర్రంశెట్టి బాబ్జి సర్వసిద్ధి లక్ష్మణరావు, పీల మహేష్, పురం శెట్టి శివాజీ, రామకుర్తి నరసింహ అధిక సంఖ్యలో కూటమి నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

### పచ్చి రొట్ట నవధాన్యాల కిట్లతో

# సహజ వ్యవసాయానికి కొత్త ఊపు

### - దేవరపల్లి మండలంలో 500 కిట్లు పంపిణీ - జిల్లా వ్యవసాయ అధికారి రాబర్ట్ పాల్



**దేవరపల్లి/ రాజమండ్రి (మనసులో మాట), ఏప్రిల్ 13:** దేవరపల్లి మండలంలో సహజ వ్యవసాయానికి ప్రోత్సాహం కల్పించే దిశగా పచ్చి రొట్ట (పీఎండీఎస్), నవధాన్యాల కిట్ల పంపిణీ కార్యక్రమం సోమవారం ఘనంగా నిర్వహించారు. ఎర్నగూడెం శ్రీ వేణుగోపాల ప్రాథమిక పరపతి సంఘం ఆధ్వర్యంలో మొత్తం 500 నవధాన్యాల కిట్లు తయారు చేసి రైతులకు అందజేశారు.

ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి రాబర్ట్ పాల్ మాట్లాడుతూ పచ్చి రొట్ట (గ్రీన్ మాన్యూరింగ్) విధానం రైతులకు అనేక విధాలుగా ఉపయోగకరమని తెలిపారు. నవధాన్యాల సాగుతో భూమిలో సేంద్రియ కార్బన్ శాతం పెరగడం, భూసారం మెరుగుపడడం, తేమ నిల్వ సామర్థ్యం పెరగడం జరుగుతాయని చెప్పారు. అంతేకాకుండా పశువులకు పోషకాహార మేత లభించడం, రసాయన ఎరువుల వినియోగం తగ్గడం, పంటలకు పురుగు తెగుళ్లను తట్టుకునే శక్తి పెరగడం ద్వారా దిగుబడులు పెరిగి, సాగు ఖర్చులు తగ్గి రైతులకు నికర ఆదాయం పెరుగుతుందని వివరించారు. ఒక్కో కిట్‌లో 15 రకాల విత్తనాలను 10 కిలోల చొప్పున ప్యాక్ చేసి, రూ.800ల ధరకు సొసైటీ ద్వారా రైతులకు అందిస్తున్నామని జిల్లా వ్యవసాయ అధికారి రాబర్ట్ పాల్ తెలిపారు. జిల్లాలోని అన్ని మండలాల్లో ఇదే విధంగా సొసైటీలు ముందుకు వచ్చి నవ ధాన్యాల కిట్లు తయారు చేసి రైతులకు అందించాలని ఆయన సూచించారు. తూర్పు గోదావరి జిల్లాలో 21 మండలాల్లో కలిపి సుమారు 60 వేల ఎకరాల్లో పచ్చి రొట్ట సాగు చేపట్టాలని లక్ష్యంగా పెట్టుకున్నామని ఆయన తెలిపారు. ప్రకృతి వ్యవసాయ జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ బీ తాతారావు మాట్లాడుతూ సహజ వ్యవసాయం ద్వారా నేల ఆరోగ్యం కాపాడడంతో పాటు స్థిరమైన వ్యవసాయాన్ని సాధించవచ్చన్నారు. నవధాన్యాల పచ్చి రొట్ట పద్ధతి ద్వారా పశువులకు పోషకమైన పచ్చి మేత లభించడం వల్ల పశువుల ఆరోగ్యం మెరుగు పడుతుందని, పాల ఉత్పత్తి కూడా పెరుగుతుందని తెలిపారు. రైతులు ఈ విధానాన్ని విస్తృతంగా అనుసరించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రకృతి వ్యవసాయ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ బీ తాతారావు, సచివాలయ, గ్రామ పంచాయతీ సిబ్బంది, స్థానిక సొసైటీ అధ్యక్షుడు పీ సుబ్బరాజు, స్థానిక నాయకులు భాస్కర్, రైతులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



కేజిఆర్ కాలేజ్ లో ఘనంగా135వ

# అంబేద్కర్ జయంతి వేడుకలు

**భీమవరం, (మనసులో మాట) ఏప్రిల్ 13:** కేజిఆర్ కాలేజ్ లో 135వ డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రాంగణంలో డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ & కరస్పాండెంట్ మెంటే రామ్ మనోహర్ మాట్లాడుతూ, డా. అంబేద్కర్ గారి సేవలు దేశానికి అపారమని, ఆయన చూపిన మార్గం యువతకు ఆదర్శమని పేర్కొన్నారు. సమానత్వం, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన కృషి ఎప్పటికీ చిరస్మరణీయమని ప్రెసిడెంట్ కొటికలపూడి గోవింద రావు ,ట్రెజరర్ గన్నాబత్తుల శ్రీనివాస్ అన్నారు. జాయింట్ సెక్రటరీ ఆరేటి ప్రకాష్ మాట్లాడుతూ, అంబేద్కర్ గారి ఆలోచనలు ప్రతి ఒక్కరూ అనుసరించాలని, విద్య ద్వారానే సమాజం అభివృద్ధి సాధ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ ప్రిన్సిపాల్ ఐ.రామచంద్రమూర్తి ,పీజీ కోర్సెస్ డైరెక్టర్ డాక్టర్ తోట రామమూర్తి ,పీజీ కంట్రోలర్ చాముండేశ్వరి దేవి, జూనియర్ కాలేజీ ఇంచార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ ఎంవీబీ గంగాధర్ రావు ,యన్ స్ స్ ప్రోగ్రాము ఆఫీసర్స్ మురళీ ,రాంబాబు, సునీత ,ఐజాక్ బాబు ,అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొని డా. అంబేద్కర్ గారికి ఘన నివాళులు అర్పించారు.

## వేసవి సెలవులను..

# సౌకర్యాలు మెరుగుపరచడానికి ఉపయోగించాలి

**- ధవళేశ్వరంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గురుకులాన్ని సందర్శించిన బీజేపీ రాష్ట్ర దళిత మోర్చా ప్రతినిధులు..**



**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఏప్రిల్ 13:** ధవలేశ్వరంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గురుకులంలో బీజేపీ రాష్ట్ర దళిత మోర్చా అధ్యక్షుడు పనతాల సురేష్, ఓబీసీ మోర్చా అధ్యక్షుడు రొంగల గోపి శ్రీనివాస్ సందర్శించారు. జిల్లా వ్యాప్తంగా విద్యార్థులు సెలవులకు వెళ్లే ముందు ప్రతి హాస్టల్లో తల్లిదండ్రులు, వార్డెన్లు సమావేశాలు నిర్వహించి హాస్టల్ ప్రమాణాలను మెరుగుపరిచే విధంగా ప్రయత్నం చేయాలని సూచించారు. విద్యార్థులతో సంభాషించిన వారు భోజన సదుపాయం ప్రమాణాలు మెరుగ్గా ఉన్నాయని, కొంత మరమ్మత్తులు అవసరాన్ని గుర్తించామని, వాటిని వెంటనే పూర్తి చేసే విధంగా ప్రయత్నం చేయాలని కోరారు. ఈ విషయాలను బీజేపీ నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక "జనతా వారధి" ద్వారా జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్ళగా వెంటనే స్పందించి సమస్య పరిష్కారం అయ్యే విధంగా ప్రయత్నిస్తామని తెలిపారని చెప్పారు. ఈ కార్యక్రమంలో జనతా వారధి జిల్లా కన్వీనర్ శివరామకృష్ణంరాజు, కో కన్వీనర్ యానాపు ఏసు, స్వామి సూర్యకిరణ్, తగరం సురేష్, కొరగంటి సతీష్, మీనాక్షి, మన్యం శీను, కుబేర్‌రావు, సోమేశ్వరరావు, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

# ప్రజలకు సంతృప్తికర సేవలందించాలి

**- అదనపు కమిషనర్ పీవీ రామలింగేశ్వర్ - పీజీఆర్ఎస్ ద్వారా 25 అర్జీలు స్వీకరణ**



**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఏప్రిల్ 13:** అర్జీదారుల సంతృప్తే ప్రామాణికంగా ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్)లో వచ్చిన వినతులను పరిష్కరించాలని అదనపు కమిషనర్ పీవీ రామలింగేశ్వర్ అన్నారు. నగర పాలక సంస్థ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదికను సోమవారం నిర్వహించగా.. మొత్తం 25 అర్జీలు వచ్చాయి. వీటిలో ఇంజనీరింగ్ కి సంబంధించి 8, రెవెన్యూకి సంబంధించి 3, టౌన్ ప్లానింగ్ కి సంబంధించి 10, పబ్లిక్ హెల్త్ కి సంబంధించి 2, వార్డు సచివాలయాలకు సంబంధించి రెండు ఉన్నాయి. నిబంధనలు పాటిస్తూ నిర్దేశించిన గడువులోగా సమస్యలకు జవాబుదారీతనం కలిగి పరిష్కారం చూపాలని సంబంధిత అధికారులకు ఈ సందర్భంగా సూచించారు. కొన్ని అర్జీల విషయంలో అధికారులే క్షేత్ర స్థాయికి వెళ్లవలసి ఉంటుందని.. తద్వారా ఫిర్యాదు యొక్క యదార్థ స్థితిగతులు తెలుసుకోవచ్చని తెలిపారు. లాగిన్లకు వచ్చిన అర్జీలను ఎప్పటికప్పుడు చూడాలని.. పెండింగ్ లో ఉండకూడదని సూచించారు. 24 గంటలలో గడువు ముగిసే పిటిషన్లు బియాండ్ ఎస్ఎల్ఏ లోకి వెళ్లకుండా ముందుగానే పరిష్కరించాలన్నారు. అలాగే తమ ఫిర్యాదు స్థితిని 1100 నెంబర్ కు కాల్ చేసి అర్జీదారుడు తెలుసుకోవచ్చన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ ఎస్ వెంకటరమణ, ఎస్ఈ రీటా, సిటీ ప్లానర్ జీవీఎస్ఎన్ మూర్తి, మేనేజర్ అబ్దుల్ మలిక్, అన్ని విభాగాల అధికారులు పాల్గొన్నారు.

**అన్నవరం పాలకమండలి సభ్యుడు పాలచర్ల నాగేంద్ర చౌదరి చే**

# అన్నా క్యాంటీన్ లో పేదలకు అన్నదానం



**జగ్గంపేట (మనసులో మాట) ఏప్రిల్ 13..** స్థానిక కాకినాడ రోడ్ లోని ఎన్టీఆర్ స్మారక మందిరం వద్ద ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జిల్లా టిడిపి అధ్యక్షుడు జ్యోతుల నవీన్ ఆధ్వర్యంలో గత ఐదు సంవత్సరాలుగా ప్రతి సోమవారం పేదలకు ఉచితంగా అన్నదానం నిర్వహిస్తున్నారు. టిడిపి యువనేత, భారతీయ ధర్మ పరిషత్ కార్యనిర్వాహక రాష్ట్ర అధ్యక్షుడు పాలచర్ల నాగేంద్ర చౌదరి కి అన్నవరం దేవస్థానం బోర్డు సభ్యుడిగా నియమితులైన సందర్భంలో ఈ వారం ఆయన ఆర్థిక సహాయంతో 500 మందికి ఉచితంగా అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా నాగేంద్ర చౌదరి మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా మా ప్రియతమ నాయకులు జ్యోతుల నెహ్రూ, నవీన్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో అతి తక్కువ డబ్బులు తీసుకుని అన్నా క్యాంటీన్లో అన్నదానానికి సహకరిస్తున్నానని ఈ వారం నాకు కూటమి ప్రభుత్వం, మా నాయకులు ఆశీస్సులతో నాకు అన్నవరం బోర్డు సభ్యుడుగా నియమించిన సందర్భంగా 500 మందికి అన్నదానం నిర్వహించామని అన్నారు. జ్యోతుల నెహ్రూ స్ఫూర్తితో ఆధ్యాత్మిక, సామాజిక సేవా కార్యక్రమాలు అనేకం చేస్తున్నానని పేదవారికి ఆకలి తీర్చుటలో వచ్చే ఆనందం మరుపు రానిదని వచ్చేవారం ప్రభుత్వ అన్న క్యాంటీన్ ప్రారంభించేశీదుకు చర్యలు తీసుకుంటున్నారని నాగేంద్ర చౌదరి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ వి ఎస్ అప్పలరాజు, శీను మణిబాబు జీను మణిబాబు, కొత్త కొండబాబు, దేవరపల్లి మూర్తి, పాండ్రంగి రాంబాబు, మండపాక అప్పన్న దొర, వేములకొండ జోగారావు, పీలా మహేష్, బద్ది సురేష్, నాగిరెడ్డి అనిల్, వాన శక్తి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ బకాయిల విడుదల పట్ల హర్షం

**సీఎం చంద్రబాబుకు అభినందనలు తెలిపిన విశ్రాంత ఉద్యోగుల సంఘ అధ్యక్షుడు తోలేటి సూర్య నారాయణ**




**జగ్గంపేట (మనసులో మాట) ఏప్రిల్ 13..** జగ్గంపేటలో స్థానిక గోకవరం రోడ్డు లో గల పెన్షన్ల భవనం వద్ద అధ్యక్షుడు తోలేటి సూర్యనారాయణ అధ్యక్షతన సమావేశం నిర్వహించడమైనది. సదరు సమావేశంలో అధ్యక్షుడు మాట్లాడుతూ విశ్రాంతి ఉద్యోగులకు కూటమి ప్రభుత్వం పెండింగ్ లో ఉన్న బకాయిలు 6,059 కోట్ల రూపాయలు విడుదల చేయడం పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు కు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు ,ఆర్థిక శాఖ మంత్రి పైయ్యావుల కేశవ్ కు స్థానిక శాసనసభ్యుడు మరియు టీటీడీ పాలక మండల సభ్యుడు జ్యోతుల నెహ్రూ కు హృదయ పూర్వక అభినందనలు తెలిపారు.గత ప్రభుత్వంలో ఉద్యోగులు,ఉపాధ్యాయులు పెన్షనర్లు అనేక ఇబ్బందులు పడ్డారని ,ఆర్థికంగా నష్టపోయారని, సక్రమంగా సకాలంలో జీతాలు కూడా చెల్లించకుండా ఇబ్బందులకు గురి చేశారని ,ఈ ప్రభుత్వం వచ్చాక గత డి ఏ బకాయిలు జనవరి 14 న చెల్లించడం జరిగిందని ఇప్పుడు అన్ని రకాల బకాయిలు చెల్లించడం పట్ల రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం హర్షం వ్యక్తం చేయుచున్నదని ఇందుకు కృషి చేసిన జేఏసీ కమిటీ చైర్మన్ విద్యా సాగర్ కు, ఉపాధ్యాయ సంఘాల నాయకులకు ,పెన్షనర్స్ సంఘ నాయకులకు ధన్యవాదాలు తెలిపారు.తొలిత సంఘ కార్యక్రమాల గురించి ప్రధాన కార్యదర్శి ఎం. మల్లేశ్వరరావు , హెచ్. వి. ఆర్ జోషి లు మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ఆర్థిక ఇబ్బందుల్లో ఉందని , అయినప్పటికీ ఎవరూ ఊహించని విధంగా బకాయిలు విడుదల చేయడం పట్ల పెన్షనర్స్ , ఉద్యోగులకు చాలా ఆనందం కలిగించిందని , నిజమైనా సంక్రాంతి ఈ సంవత్సరం జరుపుకున్నామని అలాగే నూతన పిఆర్సి కమిటీ ని కూడా త్వరలో ప్రకటించాలని కోరారు.అనంతరం సంఘ సభ్యుల సమక్షంలో ఈరోజు తన యనభైయ్యవ పుట్టినరోజు పండుగను జరుపు కొంటున్న డి. వి. వి. యస్. ప్రసాద్ కు శాలువా తో ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు చంద్రమౌళి వెంకట శాస్త్రి ,గోన చక్ర రావు ,ఎం. రామలింగేశ్వరరావు , సి.హెచ్. సత్యనారాయణ , పడాల వీర వెంకట సత్యనారాయణ ,టి. జె. స్వామి,మామిడి చంద్ర రావు నక్కా వెంకన్న , సలాది వెంకటేశ్వరరావు , సి.హెచ్. సూర్యప్రకాశరావు , ఇల్ల బుద్దా జీ , ఎయిడెడ్ సత్యనారాయణ మూర్తి , యన్.వి . సత్యనారాయణ , జి.సుబ్బరాజు ,రామకృష్ణ , హరి గోపాల్ ,సువార్త పాల్ తదితరులు పాల్గొన్నారు.



ఏలేశ్వరం అర్బన్ అప్పన్నపాలెం లో

## ఐసిడిఎస్ ఆధ్వర్యంలో 8 వ పోషణ పక్వాడ

ఏలేశ్వరం (మనసులో మాట) ఏప్రిల్ 13.. కాకినాడ జిల్లా ఏలేశ్వరం నగర పంచాయతీ అప్పన్నపాలెం లో ఐసిడిఎస్ ప్రత్తిపాడు ప్రాజెక్ట్ సిడిపిఓ పద్మావతి సూచనలు మేరకు 8వ పోషణ పక్వాడ కార్యక్రమము ను సూపర్వైజర్ సూర్య కుమారి ఆధ్వర్యంలో ఏలేశ్వరం సెక్టార్ అప్పనపాలెం సెంటర్ నందు చేపట్టారు. ఈ నెల 9 నుండి 23 తేదీ వరకూ ఐసిడిఎస్ ప్రత్తిపాడు ప్రాజెక్ట్ పరిధిలో అంగన్వాడి కేంద్రాలలో చేపడుతున్న 5వ రోజు కార్యక్రమంలో భాగంగా అప్పన పాలెం గ్రామంలో అంగన్వాడి సెంటర్ నందు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గర్భిణీ బాలింతలు ఆరు నెలల నుండి మూడు సంవత్సరాల పిల్లల తల్లులకు పిల్లల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. అనంతరం బాలింతలకు పోషక పదార్ధాలను అందించారు. చిన్నారులను ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దే ప్రక్రియ అంగన్వాడి కేంద్రాల ద్వారానే ప్రారంభమవు తుందని వారన్నారు. చిన్నారులకు రెండు సంవత్సరాలు వయస్సు వచ్చేసరికి మెదడు 80 శాతం అభివృద్ధి చెందు తుందని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలను చెడు వ్యసనాలైన ఐస్క్రీం చక్కెర వంటి పదార్ధాలకు స్క్రీన్ టీవీ మొబైల్ ఫోన్ వంటి వాటికి దూరంగా ఉంచాలని కోరారు. తమ తమ పిల్లలకు ఇంటి లోపల మరియు బయట ప్రదేశాలలో ఆటలకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు సూచించారు. దీని ద్వారా శారీరక నైపుణ్యాలు మెరుగుపడతాయని సామాజిక భావోద్వేగా వికాసం పెరుగుతుందన్నారు. మంచి పోషకాలు అందించాలని దీని ద్వారా రోగ నిరోధక శక్తి పెరుగు తుందని మెదడు అభివృద్ధికి సహాయపడుతుందని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ నాయకులు, సూపర్వైజర్ సూర్య కుమారి, ఐసిడిఎస్ టీచర్ లు, హెల్పర్ లు, పలువురు గర్భిణీలు బాలింతలు, చిన్నారుల తల్లులు పాల్గొన్నారు.

ఈ నెల 18 న రామచంద్రపురంలో

## ఉద్యోగ మేళా

రామచంద్రపురం(మనసులోమాట) ఏప్రిల్ 13.. రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుద్యోగ నిర్మూలన కోసం వారం వారం రామచంద్రపురం ఉపాధి భవన్లో నిర్వహించే 41 వ జాబ్ మేళాలో భాగంగా ఈనెల 18 న శనివారం ఉదయం 10 గంటలకు ఉద్యోగ మేళా నిర్వహించ బడుతుందని మంత్రి కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. అనంతపురం, పెనుగొండ లో ఉన్న ప్రముఖ కియా సంస్థ నందు మరియు దాని అనుబంధ సంస్థలైన ఎస్ జె జి వికాస్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థలలో డిప్లమా మరియు బీటెక్ చదివిన 30 సంవత్సరాల లోపు పురుష అభ్యర్థులకు 18 నుంచి 20 వేల జీతంతో పాటు ఉచిత భోజన రవాణా సదుపాయంతో ప్రొడక్షన్ డిపార్ట్మెంట్ నందు ఉద్యోగముల కొరకు ఇంటర్వ్యూలు నిర్వహించబడుతుంది. అదేవిధంగా స్థానికంగా రామచంద్రపురంలో గోదావరి సోలార్ కంపెనీ నందు 18 నుంచి 30 సంవత్సరాల లోపు స్త్రీ అభ్యర్థులకు టెలికాలర్లను 18 నుంచి 30 సంవత్సరాల పురుష అభ్యర్థులకు మార్కెటింగ్ నందు 12 నుంచి 15 వేల జీతంతో పనిచేసే విధంగా టెలికాలర్ మరియు మార్కెటింగ్ స్టాఫ్ కొరకు ఇంటర్వ్యూ నిర్వహించబడుతున్నాయి. మార్కెటింగ్ స్టాఫ్ కు వారు అనుభవాన్ని ఆధారంగా కూడా జీతం లభిచును. మరిన్ని వివరాలకు 9515481671 ఫోన్ నెంబర్ లో సంప్రదించగలరు. అర్హులైన నిరుద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ అధినేత వాసంశెట్టి సత్యం కోరారు.

# ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు

**- చలివేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే అంజిబాబు**

భీమవరం, (మనసులో మాట) ఏప్రిల్ 13 : వేసవిలో ప్రయాణికులకు దాహం తీర్చడం కోసం చలివేంద్రాలను ఏర్పాటు చేయడం అభినందనీయమని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. భీమవరం వీరమ్మ పార్క్ వద్ద గ్రీన్ పార్క్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఎమ్మెల్యే అంజిబాబు ప్రారంభించారు. గత 20 ఏళ్లుగా గ్రీన్ పార్క్ వాకర్స్ అసోసియేషన్ ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నారని, అసోసియేషన్ సభ్యులను ఎమ్మెల్యే అంజిబాబు అభినందించారు. గ్రీన్ పార్క్ వాకర్స్ అసోసియేషన్



గౌరవాధ్యక్షులు ఇల్లా రాధా, అధ్యక్ష, కార్యదర్శులు పడాల వాసు, కె ఆనంద్ మాట్లాడుతూ మజ్జిగ చలివేంద్రాన్ని గత 20 ఏళ్ల నుంచి దాతల సహకారంతో నిర్వహిస్తున్నామని, 75 రోజులపాటు ఈ చలివేంద్రం కొనసాగుతుందన్నారు. కార్యక్రమంలో అసోసియేషన్ జాయింట్ సెక్రెటరీ భాస్కరరావు, ట్రెజరర్ మూర్తి, వైస్ ప్రెసిడెంట్ కెవి రమణ, ముఖ్య కార్యవర్గ సభ్యులు సామన సత్తిబాబు, మాదాసు బాబి, మాదాసు సాయి, రామాయణం శివ బాబు, రామాయణం చిన్నారి, కృష్ణ బలిజ కార్పొరేషన్ చైర్మన్ గంటా త్రిమూర్తులు, రాష్ట్ర ముస్లిం మైనారిటీ కార్పొరేషన్ డైరెక్టర్ షబీనా బేగం, భీమేశ్వర స్వామి దేవస్థానం, దాసాంజనేయ స్వామి దేవస్థాన చైర్మన్లు గని రెడ్డి త్రినాథ్, దారపురెడ్డి త్రివిక్రమ్, మాజీ కౌన్సిలర్లు ఎండి నౌషాద్, మాగాపు ప్రసాద్, సూరిబాబు, కె నరేంద్ర, అరవ నాగేశ్వరరావు, రావూరి అనంత్, మాగాపు భగత్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రసాదం కోసం భక్తులు.. ప్రోటోకాల్ కోసం జనసేన ఆందోళన

పెద్దాపురం, (మనసులో మాట) ఏప్రిల్ 13; పెద్దాపురం మండలం కట్టమూరు కేశవ పట్టాభి రామస్వామి ఆలయం వద్ద ప్రసాదం కోసం భక్తులు, ప్రోటోకాల్ అమలు చేయాలని జనసైనికులు ఆందోళన చేశారు. దేవాదాయ శాఖ ఈవో కాట్నం జగన్మోహన్ శ్రీనివాస్, పాలకమండలి ఆధ్వర్యంలో కేశవ రామస్వామి ఆలయ ప్రతిష్ట మహోత్సవాలను సోమవారం ఏర్పాటు చేశారు. ప్రతిష్ట మహోత్సవాల ప్రచారం జోరుగా చేశారు. దీంతో స్థానికులు పరిసర గ్రామాల భక్తులు ఆలయానికి సోమవారం భారీగా తరలివచ్చారు. ఆలయం వద్ద ఈవో శ్రీనివాస్ ఏర్పాటు చేసిన శిలాఫలకంపై జనసేన జిల్లా అధ్యక్షులు, డిసిసిబి చైర్మన్ తుమ్మల రామస్వామి బాబు పేరు



లేకపోవడంతో జనసైనికులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఈవో శ్రీనివాసును నిలదీశారు. ప్రోటోకాల్ అమలు చేయాలంటూ ఆందోళన చేశారు. ఒకపక్క జనసైనికుల ఆందోళన కొనసాగుతుండగా ఆలయం వద్ద వేలాదిగా తరలివచ్చిన భక్తులకు అన్నప్రసాద దక్కని పరిస్థితి నెలకొంది. అధికారులు, పాలకవర్గ సభ్యులు అరకొరగా మాత్రమే ఏర్పాట్లు చేశారని, భక్తులకు సరిపడా అన్న ప్రసాదం సిద్ధం చేయలేదని స్థానికులు భక్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. కొద్దిమందికి మాత్రమే అన్నప్రసాదం లభించడం, యాలాదిగా వచ్చిన భక్తులు అన్న ప్రసాదము లేక వెనక్కి వెళ్లవలసిన దుస్థితి ఏర్పడింది. కనీసం అన్నప్రసాదాన్ని కూడా అందించలేని పరిస్థితి పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తూ అధికారులు పాలకవర్గ తీరుపై భక్తులు, ప్రజలు, స్థానికులు తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. జన సైనికుల రగడ, భక్తుల ఆగ్రహంతో దేవాదాయ శాఖ అధికారులు, పాలకమండలి నేతలు పోలీసుల భద్రత ఏర్పాటు చేసుకోవలసిన పరిస్థితి వచ్చింది

# అధికారుల నిర్లక్ష్యానికి యండగండి శివాలయం లేఅవుట్ నిదర్శనం..!

**- సిపిఎం. ధనికొండ శ్రీనివాస్**

ఉండి., (మనసులో మాట) ఏప్రిల్. 13 : ఉండి మండలం యండగండి గ్రామంలోని శివాలయం లేఅవుట్లో నివాసం ఉంటున్న నివాసిత కుటుంబాల వారు మౌలిక వసతులు కల్పించాలంటూ గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద సోమవారం ఆందోళన వ్యక్తం చేస్తూ ధర్నా నిర్వహించారు. కాలనీ ఏర్పాటు చేసినప్పటి నుండి ఇప్పటివరకు కనీస సదుపాయాలు కూడా కల్పించకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వారు వాపోయారు. ధర్నాలో పాల్గొన్న బాధితులు మాట్లాడుతూ కాలనీలో రహదారులు లేకపోవడంతో వర్షాకాలంలో మట్టి బురదగా మారి రాకపోకలు పూర్తిగా స్తంభించిపోతున్నాయని తెలిపారు. డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో మురుగు నీరు ఇళ్ల ముందు నిల్వ ఉండి దుర్వాసన వ్యాపిస్తున్నదని, దానివల్ల దోమలు పెరిగి వ్యాధులు వ్యాప్తి చెందే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. తాగునీటి కోసం ఆర్వో ప్లాంట్లను ఆశ్రయించాల్సి వస్తుందని, విద్యుత్ వీధి దీపాలు లేకపోవడంతో రాత్రివేళల్లో చీకటి నెలకొని మహిళలు, చిన్నారులు భయాందోళనకు గురవుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమానికి



మద్దతుగా సిపిఎం జిల్లా నాయకులు ధనికొండ శ్రీనివాస్ హాజరై మాట్లాడుతూ గత ప్రభుత్వంలో నిరుపేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించి ఇల్లు నిర్మాణం చేయకపోతే స్థలాలు వెనక్కి తీసుకుంటామని అధికారుల ద్వారా ఒత్తిడి తీసుకువచ్చారని విమర్శించారు. ఆ పరిస్థితుల్లో ప్రజలు అప్పులు చేసి ఇళ్లు నిర్మించుకున్నప్పటికీ, ప్రభుత్వం వాగ్దానం చేసిన మౌలిక వసతులు ఇప్పటివరకు అందించకపోవడం బాధాకరమన్నారు. ఇప్పటికే నాలుగు సంవత్సరాలు గడిచినా కాలనీలో ఎటువంటి అభివృద్ధి పనులు చేపట్టకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని ఆయన మండిపడ్డారు. వెంటనే స్పందించి రహదారులు, డ్రైనేజీ, తాగునీరు, విద్యుత్ సౌకర్యాలు కల్పించకపోతే ప్రజలతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ధర్నాలో పాల్గొన్న మహిళలు తమ సమస్యలను కన్నీళ్లతో వివరించారు. వర్షాల సమయంలో ఇళ్లలోకి నీరు చేరి జీవనం అసహనంగా మారుతోందని చెప్పారు. అనేక సార్లు గ్రామపంచాయతీ అధికారులు, ప్రజాప్రతినిధులకు వినతిపత్రాలు అందించినప్పటికీ ఎటువంటి స్పందన రాకపోవడం పట్ల తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా గ్రామపంచాయతీ అధికారులకు వినతిపత్రం సమర్పించిన బాధితులు, తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించకపోతే మండల స్థాయిలో, జిల్లా స్థాయిలో మరింత పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ ధర్నాలో కాలనీ వాసులు నూనె కుమారి, పి. కనకలక్ష్మి, దండుబోయిన గంగమ్మ, గండేటి పార్వతి, ఎస్.భారతి, కె.నాగమణి, బొబ్బరపు ధనలక్ష్మి, బొడ్డు శ్రీనివాస్, రామారావు, సీపీఎం నాయకులు కిలారి తవిటి నాయుడు, వీరవల్లి త్రిమూర్తులు, తదితరులు పాల్గొని తమ సమస్యలను వినిపించారు.

# అమరావతికి చట్టబద్ధత - ఆంధ్రుల చరిత్రలో సువర్ణ అధ్యాయం

**- కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ**

## రాష్ట్రపతి ముర్మును కలిసి కృతజ్ఞతలు తెలిపిన మంత్రి లోకేష్, కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ, ఎన్‌డిఎ కూటమి ఎంపీల బృందం





**న్యూఢిల్లీ/ భీమవరం, (మనసులో మాట) ఏప్రిల్ 13 :** రాజధాని అమరావతి చట్టానికి గౌరవ రాష్ట్రపతి ఆమోద ముద్ర వేయడం ద్వారా ఆంధ్రప్రదేశ్ ఉజ్వల భవిష్యత్తుకు బలమైన పునాది పడిందని కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ హర్షం వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతికి శాశ్వతత్వాన్ని కల్పిస్తూ చారిత్రక చట్టంపై సంతకం చేసిన భారత రాష్ట్రపతి గౌరవనీయులు శ్రీమతి ద్రౌపది ముర్ము ను రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్, కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ, ఎన్డీఏ ఎంపీల బృందం రాష్ట్రపతి భవన్‌లో సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఐదు కోట్ల ఆంధ్రుల తరపున రాష్ట్రపతికి వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ చారిత్రాత్మక సందర్భంలో శ్రీనివాస వర్మ రాష్ట్రపతికి శాలువా సమర్పించి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ మాట్లాడుతూ రాష్ట్రపతి సంతకం ద్వారా అమరావతి రాజధానిగా కోట్లాది మంది ఆంధ్రుల కలలకు లభించిన చట్టబద్ధమైన గ్యారంటీ అని అభివర్ణించారు. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి మొదటి నుండి ఎంతో ప్రాధాన్యత ఇస్తోందని, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అమరావతిని అత్యుత్తమ రాజధానిగా తీర్చిదిద్దే దిశగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చిత్తశుద్ధితో అడుగులు వేస్తున్నాయని పేర్కొన్నారు. రాజధాని కోసం భూములిచ్చిన రైతుల త్యాగాలను రాష్ట్రపతి స్వయంగా కొనియాడడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ఈ పర్యటనలో భాగంగా అమరావతి చరిత్ర, భవిష్యత్ నిర్మాణ ప్రణాళికలతో కూడిన ప్రత్యేక పుస్తకాన్ని రాష్ట్రపతికి అందజేశారు.



# సదుపాయాల పై ఆరా

## పదో తరగతి మూల్యాంకన కేంద్రాన్ని పరిశీలించిన కాకినాడ జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్

**కాకినాడ (మనసులో మాట) ఏప్రిల్ 13..** కాకినాడ సాలిపేట మున్సిపల్ బాలికల పాఠశాలలో జరుగుతున్న పదోవ తరగతి మూల్యాంకన కేంద్రాన్ని సోమవారం జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ విద్యాశాఖ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయా తరగతి గదిలో జరుగుతున్న పదోవ తరగతి మూల్యాంకన తీరును విద్యాశాఖ అధికారులు అడిగి తెలుసుకున్నారు. మూల్యాంకనంలో పాల్గొన్న ఉపాధ్యాయులకు కల్పించిన సదుపాయాలు ఇతర వివరాలు ఆరా తీశారు. గత మార్చి నెల16 నుంచి ఏప్రిల్ 2 వరకు జరిగిన పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు సంబంధించి మూల్యాంకనం కాకినాడ జిల్లాలో కాకినాడ సాలిపేట మున్సిపల్ బాలికల పాఠశాలలో ఏప్రిల్ 06 నుంచి 15 వరకు జరగనున్నదని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ ఈ సందర్భంగా తెలిపారు. ఈ పరిశీలనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా విద్యాశాఖ అధికారి పి. రమేష్, ఇతర విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# 4వ డివిజన్లో నారీ శక్తి అభియాన్



**కాకినాడ (మనసులో మాట) ఏప్రిల్ 13..** కాకినాడ లోని 4వ డివిజన్ సచివాలయం లో నారీ శక్తి అభియాన్ కార్యక్రమం భాగంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రత్యక్ష ప్రసార కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ కార్యకర్త దిలీప్ కుమార్ సధనాని , బీజేపీ వి సుబ్బారావు, టిడిపి వార్డు ఇన్‌చార్జ్ మల్లిపూడి కుమార్, టిడిపి కో-ఇన్‌చార్జ్ వి దళమ్మ, టిడిపి నాయకుడు ఓం నమ శివాయ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం వారికి ప్రభుత్వ పథకాల ప్రయోజనాల గురించి వివరంగా తెలియజేశారు. నారీ శక్తి అభియాన్ ద్వారా మహిళల సాధికారతకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ఈ సందర్భంగా వారు అభినందించారు. ఈ కార్యక్రమం మహిళా సాధికారత ప్రాముఖ్యతను చాటి చెప్పుతూ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

# ఎమ్మెల్సీ వంక రవీంద్రనాథ్ ను పరామర్శించిన కుందుల సత్యనారాయణ



**నిడదవోలు (మనసులో మాట) ఏప్రియల్ 13..** ఎమ్మెల్సీ వంక రవీంద్రనాథ్ తల్లి వంక నాగమణి ఇటీవల మరణించిన సంగతి తెలుసుకొని నిడదవోలు నియోజకవర్గం తెదేపా సీనియర్ నాయకులు కుందుల వీర వెంకట సత్యనారాయణ సోమవారం తణుకులో వంక రవీంద్రనాథ్ స్వగృహంలో ఎమ్మెల్సీ వంక రవీంద్రనాథ్ ని పరామర్శించి వంక నాగమణి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వీరితోపాటు పలువురు నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# కబ్జా భూముల్లో 'లేఅవుట్' బోర్డులు అధికారులకు కనిపించడంలేదా?

**- పాడాప పీడీని నిలదీసిన సిపిఐ, ప్రజాసంఘాల నాయకులు**



**పిఠాపురం, (మనసులో మాట) ఏప్రిల్ 13 :** పిఠాపురం పట్టణ పరిధిలో ప్రభుత్వ భూముల కబ్జాలు యధేచ్ఛగా సాగుతున్నా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని సిపిఐ, ప్రజాసంఘాల నాయకులు మండిపడ్డారు. సోమవారం 'పాడా' కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ కార్యక్రమంలో నాయకులు రామకృష్ణ, రాజాల నాగేశ్వరరావు తదితరులు ఏపీడి వసంత మాధవిని నిలదీశారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సిఎంసీ హాస్పిటల్ సమీపంలో, చిత్రాడ బ్రిడ్జి వద్ద ఎర్ర గ్రావెల్‌తో అక్రమ లేఅవుట్లు వేసి అమ్మకాలకి బోర్డులు పెట్టినా అధికారులు ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. జగ్గయ్య చెరువులో నకిలీ పట్టాలు సృష్టించి లక్షలాది రూపాయల భూ వ్యాపారం జరుగుతోందని ఆరోపించారు. అటవీ శాఖ అనుమతులు లేకుండా చెట్లను నరికేస్తున్నా, పంట పొలాలను నాన్-లేఅవుట్లుగా మారుస్తున్నా పట్టించుకోకపోవడం వెనుక అధికారుల హస్తం ఉందన్న అనుమానాలు వ్యక్తం చేశారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గంలోనే అధికారులు ఇంత బాధ్యతారాహిత్యంగా ఉండటం దారుణమని, జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేదని ధ్వజమెత్తారు. తక్షణమే అక్రమ కబ్జాలను అరికట్టాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కందవల్లి సుబ్బారావు, సురవరపు సత్తిరాజు, కె. మనీష్ తదితరులు పాల్గొన్నారు.





# నియోజకవర్గం లో మంత్రి కందుల పరామర్శలు





**నిడదవోలు (మనసులో మాట) ఏప్రియల్ 13..** తూర్పు గోదావరి జిల్లా నిడదవోలు నియోజకవర్గం నిడదవోలు రూరల్ మండలం రావిమెట్ల గ్రామంలో జనసేన పార్టీ నాయకులు ఆచంట మహేష్ సోదరుడు ఆచంట సత్తిబాబు మరణ వార్త తెలుసుకున్న రాష్ట్ర పర్యాట క, సాంస్కృతిక మరియు సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ వారి కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించి సానుభూతి తెలిపారు. ఇంకా తిమ్మరాజుపాలెం గ్రామానికి చెందిన జనసేన పార్టీ నాయకులు నూతన సత్యానందం ఇటీవల ప్రమాదం వల్ల మరణించారు. విషయం తెలుసుకున్న ఆయన కుటుంబ సభ్యులకు పరామర్శిం చారు. ఇంకా నియోజకవర్గంలో పలువురు మృతి చెందిన కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు. ఆయన వెంట కూటమి నాయకులు, మండల పార్టీ అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

# తిరుపతిలో కార్మిక సత్తా చూపిద్దాం

**- నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేసుకుందాం - మేడే ఉత్సవాలను విజయవంతం చేయండి**

**- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు తాటిపాక మధు**



**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఏప్రిల్ 13:** ఈ నెల 26, 27, 28 తేదీలలో తిరుపతిలో నిర్వహించే ఏఐటీయూసీ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని, అలాగే 26 న జరిగే భారీ కార్మిక ప్రదర్శనకు పెద్ద ఎత్తున కార్మికులు తరలిరావాలని.. కార్మికుల సత్తా మోదీకి తెలపాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు తాటిపాక మధు పిలుపునిచ్చారు. సోమవారం ఉదయం స్థానిక జట్ల సంఘం కార్యాలయంలో మేస్త్రీల సమావేశం యూనియన్ అధ్యక్షుడు కే రాంబాబు అధ్యక్షతన నిర్వహించారు.

ముందుగా ఇటీవల ఏఐటీయూసీ మహాసభలో ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయిన కే రాంబాబు ను మధుతో పాటు జిల్లా కార్యదర్శి రేఖ భాస్కరావు, వీ కొండలరావు, సప్ప రమణ లు సత్కరించారు. ముందుగా మధు మాట్లాడుతూ మేడే సందర్భంగా జిల్లా వ్యాప్తంగా పార్టీ, ట్రేడ్ యూనియన్ శ్రేణులు వాడ వాడలా ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఇళ్ళ పట్టాలు ఇచ్చి స్థలాలు అప్పగించడానికి మీనమేషాలు లెక్కపెట్టడంలో పాలకుల ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. పాలకులు ఇళ్ళ పట్టాలు పొందిన ప్రజలకు ఆ స్థలాలను అప్పగించకపోతే లబ్దిదారులకి అండగా నిలబడి భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) ఆధ్వర్యంలో ఆ స్థలాలను లబ్దిదారులకి అప్పగిస్తామని మధు అన్నారు. ముఖ్యమంత్రిగా అధికారం చేపట్టిన చంద్రబాబు 22 నెలలు కావస్తున్నా స్థలాలు అప్పగించకపోవడం వలన ఆ స్థలాలపై రియలెస్టేట్ మాఫియా కన్ను పడుతుందని ఆయన అన్నారు. "విశాఖ ఉక్కు – ఆంధ్రుల హక్కు" అనేది కేవలం ఒక నినాదం కాదు, అది కోట్లాది మంది తెలుగు ప్రజల భావోద్వేగం అన్నారు. 32 మంది ప్రాణ త్యాగాలతో ఏర్పడిన ఈ కర్మాగారం నేడు ప్రైవేటీకరణ ముంగిట నిలబడటం శోచనీయం అన్నారు. ఒక వైపు సొంత ప్రభుత్వ రంగ సంస్థను నష్టాల సాకుతో అమ్మేయాలని చూడటం, మరోవైపు ప్రైవేటు సంస్థలకు రెడ్ కార్పెట్ పరచడం ప్రభుత్వాల ద్వంద్వ నీతికి అద్దం పడుతోందన్నారు.

సీపీఐ జిల్లా కార్యదర్శి రేఖ భాస్కరావు మాట్లాడుతూ రాయితీల వర్షం – ప్రైవేటు వ్యామోహం అని ఆరోపించారు. అనకాపల్లిలో పునాది రాయి వేసిన మిట్టల్ స్టీల్స్ వంటి సంస్థలకు వేల కోట్ల రాయితీలు, భూములు, మౌలిక సదుపాయాలు కల్పిస్తున్న పాలకులు.. అదే ఉత్సాహాన్ని విశాఖ ఉక్కును కాపాడటంలో చూపడం లేదని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలకు సొంత గనులు కేటాయించకుండా, కృత్రిమ నష్టాలను సృష్టించి, వాటిని నిర్వీర్యం చేయడం వెనుక ఉన్నది ప్రైవేటు శక్తులకు లబ్ధి చేకూర్చడమే అనే విమర్శ బలంగా వినిపిస్తోందని అన్నారు. ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కే రాంబాబు మాట్లాడుతూ విశాఖ ఉక్కు కేవలం ఒక ఫ్యాక్టరీ కాదు, అది ఉత్తరాంధ్ర ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక. వేలాది కుటుంబాలకు జీవనాధారం. దీనిని ప్రైవేటీకరించడం అంటే తెలుగు వారి ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టడమే అన్నారు. ప్రజా ప్రతినిధులు ప్రైవేటు శక్తుల ముందు మోకరిల్లడం ప్రజాస్వామ్యానికి చేటని, నష్టాలు వస్తున్నాయని అమ్మేయడం పరిష్కారం కాదు, ఆ నష్టాలకు కారణమైన లోపాలను సరిదిద్ది, సొంత గనులు కేటాయించి సంస్థను లాభాల బాటలోకి తీసుకురావడం ప్రభుత్వ బాధ్యత అన్నారు.

అభివృద్ధి పేరుతో ప్రైవేటు సంస్థలకు ఇచ్చే ప్రాధాన్యత, ప్రజల ఆస్తి అయిన ప్రభుత్వ సంస్థలను కాపాడటంలో కనిపించాలని, విశాఖ ఉక్కును ప్రైవేటీకరిస్తే చరిత్ర పాలకులను క్షమించదన్నారు. సంపద సృష్టికర్తలను కాపాడుకోవాల్సిన బాధ్యత పాలకులపై ఉందన్నారు. ఈ సమావేశంలో జట్ల సంఘం అధికార ప్రతినిధులు కళ్ల అప్పలనాయుడు, వెంకటరావు, బాలకృష్ణ, సత్యనారాయణ, హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.

# పీజీఆర్ఎస్ అర్జీలు పరిష్కారానికి అధికారులు తొలి ప్రాధాన్యత ఇవ్వాలి

**- పిజిఆర్ఎస్ కార్యక్రమానికి 437 అర్జీలు - కాకినాడ జిల్లా కలెక్టర్ ఎం ఎన్ హరేంద్ర ప్రసాద్**



**కాకినాడ (మనసులో మాట) ఏప్రిల్ 13.** ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అందిని అర్జీలకు అధిక ప్రాధాన్యానికి ఇచ్చి తప్పనిసరిగా నిర్దేశించిన గడువులోగా నాణ్యతతో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఎంఎన్ హరేంధిర ప్రసాద్ అధికారులను ఆదేశించారు.

సోమవారం కాకినాడ కలెక్టరేట్ లో జరిగిన జిల్లా స్థాయి పీజీఆర్ఎస్ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్, కాకినాడ కమిషనర్ ఎన్వీవీ సత్యనారాయణ, కాకినాడ, పెద్దాపురం ఆర్డీవోలు ఎస్ మల్లి బాబు, ఎన్ శ్రీధర్, సీపీవో పీ త్రినాథ్, డీఎల్డీవో వాసుదేవరావు ఇతర అధికారులతో కలిసి హాజరై జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అర్జీదారు నుంచి వినతులు, అర్జీలు స్వీకరించారు.

ఈ అర్జీలను ఆయా శాఖల అధికారులకు సూచిస్తూ వాటిపై సత్వరం, సమగ్రమైన విచారణ చేపట్టి, తగిన పరిష్కారం అందించాలని ఆయా శాఖల అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. బియ్యం కార్డు మంజూరు, కార్డులలోని పేర్లు మార్పులు చేర్పులు, పింఛన్లు, ఉద్యోగ ఉపాధి అవకాశాలు, మురికి కాలువలపై ఆక్రమణలు తొలగింపు, డ్రైన్, కాలువల్లో పూడిక తొలగింపు, పారిశుద్ధ్యం వంటి అంశాలపై మొత్తం 437 అర్జీలు అందాయి.

తొలుత జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ పీజీఆర్ఎస్ అర్జీల పరిష్కార పురోగతి, పాజిటివ్ పబ్లిక్ ఫర్ఫెక్షన్, కోర్టు కేసులు వంటి అంశాలపై జిల్లా అధికారులతో చర్చించారు. పీజీఆర్ఎస్ అర్జీలు సకాలంలో పరిష్కరించి, ప్రజల సంతృప్తి స్థాయిని పెంచేందుకు తీసుకోవాల్సిన చర్యలపై జిల్లా కలెక్టర్ అధికారులకు దిశా నిర్దేశనం చేశారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అందిన అర్జీలపై ప్రత్యేక దృష్టి, నిర్దేశించిన గడుగులోపు పరిష్కారించేలా కృషి చేయాలన్నారు. ప్రభుత్వ లక్ష్యం నెరవేరేలా అన్ని శాఖల జిల్లా స్థాయి అధికారులు అర్జీల పరిష్కారానికి తొలి ప్రాధాన్యత నివ్వాలన్నారు. అర్జీదారులతో నేరుగా మాట్లాడి సమస్యకు సంబంధించిన విషయాలను క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి, సవివరంగా పరిష్కార వేదికకు ఇవ్వాలన్నారు. అర్జీదారుని సమస్యకు తగిన పరిష్కారం చూపులేకపోతే అందుకు గల కారణాలు స్వయంగా అర్జీదారునికి వివరంగా తెలియజేయాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రజల నుంచి అందిన సమస్యలను సరైన పద్ధతిలో పరిష్కరించడం ద్వారా పాజిటివ్ పబ్లిక్ పర్ఫెక్షన్ శాతాన్ని పెంచవచ్చన్నారు. కోర్టు కేసులు పట్ల అధికారులు అప్రమత్తుతో వ్యవహరించాలన్నారు. జిల్లాలో ఇప్పటివరకు పరిష్కరించని అర్జీలను వారం రోజుల్లో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ అధికారులను ఆదేశించారు.

**రెవెన్యూ క్లినిక్'కు 11 అర్జీలు...**

రెవిన్యూ అంశాలలోని సమస్యల పరిష్కారం నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రారంభించిన రెవెన్యూ క్లినిక్ కార్యక్రమం సోమవారం పీజీఆర్ఎస్ కార్యక్రమంలో భాగంగా కలెక్టరేట్ వివేకానంద హాలు పైన జరిగింది. జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ కాకినాడ, పెద్దాపురం ఆర్డీవోలు ఎస్ మల్లి బాబు, ఎన్ శ్రీధర్, కెఆర్ఆర్సీ ఎస్డీసీ జి రత్నమణిలతో కలిసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు.రీ సర్వే, భూముల వివరాలు ఆన్ లైన్లో నమోదు, జాయింట్ ఎల్పీఎంలు, 22ఏ లోని భూములు, సర్వే నెంబర్లు ఇతర రెవెన్యూ అంశాలపై మొత్తం 11 అర్జీలు అందాయని జేసీ అపూర్వ భరత్ తెలిపారు. ఈ కార్యక్రమలలో అన్ని శాఖల జిల్లా స్థాయి అధికారులు, అన్ని మండలాల తహశీల్దార్లు, సర్వే అధికారులు పాల్గొన్నారు.



**పెద్ద పుల్లేరు గ్రామంలో**

## రూ.5 కోట్లల దాతలు సహకారంతో ఆలయ నిర్మాణం అభినందనీయం

**శాసనసభ ఉపసభాపతి కనుమూరి రఘురామకృష్ణంరాజు**

**ఉండి, ( మనసులో మాట) ఏప్రిల్. 13 :** ఉండి మండలం పెద్ద పుల్లేరు గ్రామంలో దాతల సహకారంతో ఐదు కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయం సందర్శించిన ఉండి ఎమ్మెల్యే మరియు ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఉపసభాపతి కనుమూరు రఘురామకృష్ణరాజు, అనంతరం శ్రీశ్రీశ్రీ భ్రమరాంబ సమేత, మల్లికార్జున స్వామి, విశ్వేశ్వర స్వామి ,నందీశ్వర చండేశ్వర, నవగ్రహ మరియు ధ్వజస్తంభయాత్ర విగ్రహ మరియు శిఖర ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్నారు. అనంతరం మాట్లాడుతూ గ్రామస్తులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సొంత స్థలంలో ఆలయం నిర్మించడం శుభ పరిణామం అని దేవాలయాలు అన్ని రకాలుగా ఉపయోగపడతాయని ముఖ్యంగా గ్రామంలో ఉన్న ప్రజలు వివిధ కారణాలతో మానసిక సమస్యలతో ఇబ్బంది పడేవారు ఆలయ ప్రాంగణంలో కూర్చొని భగవంతుని వేడుకుంటే మనసుకు ప్రశాంతత కలుగుతుందని సమస్యల కోసం లేదా గ్రామంలో అభివృద్ధి కోసం అందరూ దేవాలయంలో కూర్చొని చర్చించుకోవచ్చు అని అంతేకాకుండా దేవాలయాలు చికిత్స లయాలని కనుమూరి రఘురామకృష్ణ రాజు, కొనియాడారు పెద్ద పుల్లేరు గ్రామాన్ని ఆదర్శవంతంగా తీసుకొని శిథిలావస్థలో ఉన్న దేవాలయాలు పునర్మాణానికి భక్తులు ముందుకు రావాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో కుటమి నాయకులు, పెద్దపులేరు గ్రామస్తులు, ఆలయ కమిటీ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు

**ప్రజల దాహార్తిని తీర్చేందుకు**

# చలివేంద్రం

**- ప్రారంభించిన శివారెడ్డి సతీమణి కరుణ**



**అనపర్తి (మనసులో మాట) ఏప్రిల్ 14:** అనపర్తి మండలం అనపర్తి దేవి చౌక్ సెంటర్ లో అనపర్తికి చెందిన కొవ్వూరి శివారెడ్డి సతీమణి కరుణ దంపతులు, ప్రతి సంవత్సరం వేసవి కాలములో కీర్తిశేషులు కొవ్వూరి సూరన్న సతీమణి సత్తమ్మ, కీర్తిశేషులు కొవ్వూరి రామకృష్ణారెడ్డి సతీమణి సీతామహాలక్ష్మి వారు జ్ఞాపకార్థం చలివేంద్రం ఏర్పాటు చేస్తారు. వేసవి ప్రారంభం నుండి ముగింపు వరకు దారిని వెళ్లే బాటచారులకు ఉచితంగా మజ్జిగ, మంచినీరు ఇచ్చి ప్రజలకు దాహార్తిని తీరుస్తున్నారు. ఆదివారం ఉదయం చలివేంద్రాన్ని పందిరి వేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కర్రి వెంకట రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



### తునిలో జరిగే అంబేద్కర్ జయంతి వేడుకలను

# జయప్రదం చేయండి

**కోటనందూరు (మనసులో మాట) ఏప్రిల్ 13..** కాకినాడ జిల్లా, తుని లో జరిగే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను జయప్రదం చేయాలని కూటమి దళిత నాయకులు తెలియజేశారు. కాకినాడ జిల్లా, కోటనందూరులో మండల కూటమి దళిత నాయకులు మీడియాతో మాట్లాడుతూ ఈనెల 14వ తేదీని తుని గొల్ల అప్పారావు సెంటర్లో జరిగే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 జయంతి వేడుకలు కు నియోజకవర్గంలోని తుని, తొండంగి, కోటనందూరు, మరియు తుని పట్టణంలో నుండి కులాలు కతీతంగా అందరూ రావాలని ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే యనమల దివ్య హాజరు అవుతారని, అనంతరం భోజనాలు ఏర్పాటు చేశారని తెలియజేశారు. ఈ సమావేశంలో బోదపాటి సత్యనారాయణ, నెమ్మాది సత్యనారాయణ, కడితి చిన్న నూకరాజు, మేడికొండ నూకరాజు, కడితి ఆదినారాయణ, ఎమ్మిలి రాజు, దారకొండ గిరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబ సభ్యులకు పరామర్శ



**నిడదవోలు (మనసులో మాట) ఏప్రియల్ 13.** నిడదవోలు నియోజకవర్గం కి చెందిన సాపిరెడ్డి నాని మరియు శివ తల్లి అయినటువంటి ఇటీవల కాలంలో మరణించారు. ఈ విషయం తెలుసుకున్న శ్రీనివాస నాయుడు వారి కుటుంబ సభ్యులను నిడదవోలు మాజీ ఎమ్మెల్యే జి. శ్రీనివాస్ నాయుడు పరామర్శించారు. ఆయనతో పాటు వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆలమూరు బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా షరీఫ్...



**మండపేట (మనసులో మాట ) ఏప్రిల్ 13..** ఆలమూరు బార్ అసోసియేషన్ ఎన్నికలు సోమవారం ప్రశాంతంగా జరిగాయి. బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గ అధ్యక్షునిగా సీనియర్ న్యాయవాది ఎస్.కె షరీఫ్ ఎన్నికయ్యారు. అలాగే ప్రధాన కార్యదర్శిగా చల్లా సతీష్, జాయింట్ సెక్రటరీగా గానుగుల శేషారావు, ఉపాధ్యక్షుడిగా కే ధనరాజు, కోశాధికారిగా బి విద్యా ప్రసన్న లు తమ ప్రత్యర్థులపై భారీ మెజార్టీతో విజయం సాధించారు. అదేవిధంగా మహిళ ప్రతినిధిగా పి రమ్యశ్రీ దుర్గ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతన పాలకవర్గ ఎన్నికలలో విజయం సాధించిన వారిని పలువురు న్యాయవాదులు నాయకులు అభినందించారు.

# మహిళా పోలీస్టేషన్ సిఐ పై చర్యలు తీసుకోవాలని ఎస్పి కి ఐలు వినతి



**కాకినాడ (మనసులో మాట) ఏప్రిల్ 13..** కాకినాడ బార్ అసోసియేషన్ న్యాయవాది, ఐలు రాష్ట్ర నాయకురాలు కె నాగజ్యోతి పై మహిళా పోలీస్టేషన్ సిఐ రవికుమార్ దురుసు గా ప్రవర్తించడంతో పాటు అవమానకరంగా మాట్లాడినందుకు ఆయనపై చర్యలు తీసుకోవాలని, న్యాయవాదుల పట్ల పోలీసులు మర్యాదగా నడుచుకోవాలని, దురుసు ప్రవర్తన మానుకోవాలని ఆలిండియా లాయర్స్ యూనియన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ఎస్పికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఐలు జిల్లా అధ్యక్ష ,కార్యదర్శులు మేడపాటి ధర్మారెడ్డి , భాస్కరాచార్యులు మాట్లాడుతూ పోలీస్టేషన్లలో అధికారులు న్యాయవాదుల పట్ల దురుసుగా ప్రవర్తిస్తున్నారని , అలాగే న్యాయవాదులపై తరుచూ దాడులు జరుగుతున్నాయని దీనిపై ప్రభుత్వం తక్షణం స్పందించి న్యాయవాదుల రక్షణ చట్టం బిల్ తీసుకురావాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా గత మార్చి 21 వ తేదిన ఓ మహిళా పిర్యాది పట్ల మహిళా పోలీస్టేషన్ లో పోలీసు అనుచితంగా ప్రవర్తించాడని మాట్లాడుతున్నారని కాకినాడ బార్ అసోసియేషన్ న్యాయవాది కె నాగజ్యోతి దృష్టికి వస్తే స్టేషన్ కి వెళ్లి సిఐ రవికుమార్ ని ప్రశ్నించినందుకు ఆయన మహిళా న్యాయవాది ని కూడా అవమానించడం జరిగిందని తెలిపారు. ఇటువంటి సంఘటనలు తరచూ న్యాయవాదులకు ఎదురవ్వుతున్నాయని వాపోయారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా పై అధికారులు స్పందించా లని కోరారు. జిల్లా ఎస్పి స్పందించి విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటా మని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఐలు నాయకులు రామచంద్రరాజు , భద్రరావు , శైలజ ,రమాదేవి, దమయంతి, ప్రేమ్ నజీర్, రామోహన్ , రాజబాబు, ప్రసాద్, వరలక్ష్మి, వీరలక్ష్మీ, భారతి మంగరాజు, రెడ్డి, సత్తిరాజు, సఫియా , నాగజ్యోతి, సతీష్, హర్షవవన్ తదితరులు పాల్గొన్నారు.

### రాజకీయాలలో ఉన్నత గౌరవం కల్పించిన

# మాజీ మంత్రి దాడిశెట్టి రాజాకు రుణపడి ఉంటాం

**- గరిసింగు శివలక్ష్మి దొరబాబు**



**కోటనందూరు (మనసులో మాట) ఏప్రిల్ 13..** రాజకీయాలలో అవకాశం కల్పించి ఉన్నత గౌరవం కల్పించిన మాజీ మంత్రి, జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షులు దాడిశెట్టి రాజాకు రుణపడి ఉంటామని సర్పంచ్ గరిశింగు శివలక్ష్మి దొరబాబు లు అన్నారు. కాకినాడ జిల్లా, కోటనందూరు లో సర్పంచ్ పదవి విరమణ సందర్భంగా వార్డు మెంబర్లకు సర్పంచ్ కు ఆత్మీయ సత్కార కార్యక్రమం గరిసింగు శ్రీనివాసరావు, కురందాసు రాము ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి వైసీపీ తుని నియోజకవర్గ ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ లంక కృపానందం మరియు వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు హాజరయ్యారు. మొదటిగా వార్డు మెంబర్లకు సన్మానం చేయగా అనంతరం సర్పంచ్ గా పదవి విరమణ చేసిన గరిసింగు శివలక్ష్మి మరియు దొరబాబులకు ఆత్మీయ సన్మానం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ గరిసింగు శివలక్ష్మి దొరబాబు లు రాజకీయాలలో ప్రవేశించక మునుపే వీరి తల్లి గరిసింగు మరిడమ్మ తెలుగుదేశం పార్టీలో ఒక మహిళ నాయకురాలుగా ఉండేదని, ఆమె వారసత్వాన్ని పుచ్చుకొని మాజీ మంత్రి దాడిశెట్టి రాజా అండదండలతో గ్రామాన్ని ఎంతో అభివృద్ధి పరిచారని, మీరు మరిన్ని ఉన్నత పదవులు అలంకరించి మంచి ఉన్నత స్థానంలో ఉంటూ దంపతులిద్దరూ ప్రజా సేవలో ఉండాలని, వీరికి ఆయుష్షు, ఆరోగ్యము, ఐశ్వర్యాలతో దేవుని ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని దీవించారు. అనంతరము సన్మాన గ్రహీతలు గరిసింగు దొరబాబు శివలక్ష్మి లు మాట్లాడుతూ 2013 రాజకీయాలకు వచ్చామని మాజీ మంత్రి దాడిశెట్టి రాజా అండదండ లతో ఒకసారి ఎంపీటీసీ, మరొక్కసారి గ్రామ సర్పంచ్ గా పదవులు లభించాయని, నాకున్న పరిధిలో పార్టీకి ఎంతో సేవ చేశానని, రాజా సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించామని ఒకవేళ ఎవరైనా మా ద్వారా ఇబ్బంది పడి ఉంటే క్షమించాలని, ఇంత అభిమానం చూపించి సత్కరించిన ప్రతి ఒక్కరికి పేరు పేరున ధన్యవాదాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ మహిళా అధ్యక్షురాలు కాసారపు రత్నకుమారి, రెండు సచివాలయం ల సిబ్బంది, వీఆర్వోలు భవాని, సత్యనారాయణ, అంగన్వాడీలు ఎంపీటీసీ మల్లంపల్లి సునీత ప్రకాష్,మాజీ వాలంటీర్లు, వైసీపీ మండల దళిత నాయకులు ఏడిది రవి, బండి నాని బాబు, వివిధ గ్రామాల నుండి వచ్చిన ఎంపీటీసీలు మాజీ సర్పంచులు అభిమానులు శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.

# త్రాగునీటి సమస్యల నివారణకు యాక్షన్ ప్లాన్

**- కమిషనర్ ఎన్ వి వి సత్యనారాయణ**



**కాకినాడ (మనసులో మాట) ఏప్రిల్ 13..** కాకినాడ నగరంలో త్రాగునీటి ఎద్దడి నివారణకు సమగ్ర యాక్షన్ ప్లాన్ రూపొందించామని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.వి. సత్యనారాయణ తెలిపారు. సోమవారం ఉదయం నగరంలోని గుడారిగుంట ప్రాంతంలోని లక్ష్మీనగర్, ఆర్ఆర్ నగర్ ప్రాంతాల్లో ఆయన అధికారులతో కలిసి విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకున్న కమిషనర్‌కు, తాగునీరు సరైన విధంగా రాకపోవడం, పచ్చగా రావడం వంటి సమస్యలను నివాసితులు వివరించారు. దీనిపై స్పందించిన కమిషనర్, సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ పర్యటనలో భాగంగా కాలువల శుభ్రతపై కూడా కమిషనర్ అధికారులను ప్రశ్నించారు. శుభ్రపరిచే పనులు సక్రమంగా జరుగుతున్నాయా అనే విషయంపై ఆరా తీశారు. వేసవి కాలంలో త్రాగునీటి కొరత లేకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఎక్కడైనా తాగునీటి సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే, వాటర్ ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. ఇదిలా ఉండగా, కాకినాడ నగరాన్ని ఫ్లెక్సీ-ఫ్రీగా మార్చేందుకు చర్యలు చేపడుతున్నామని కమిషనర్ తెలిపారు. ఎవరైనా ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలనుకుంటే తప్పనిసరిగా టౌన్ ప్లానింగ్ అధికారుల అనుమతి తీసుకోవాలని, అనుమతి లేకుండా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను తొలగిస్తామని హెచ్చరించారు. ఈ పర్యటనలో కమిషనర్ వెంట హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పృథ్వి చరణ్, వాటర్ వర్క్స్ డీఈ లక్ష్మీనారాయణ, ఎలక్ట్రికల్ ఏఈ అర్జున్, శానిటేషన్ సూపర్వైజర్ నాయుడు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## ఆలయ ప్రారంభోత్సవానికి ముఖ్యమంత్రి చంద్రబాబుకి ఆహ్వానం

**నిడదవోలు (మనసులో మాట) ఏప్రియల్ 13..** తూర్పు గోదావరి జిల్లా నిడదవోలు నియోజకవర్గం ఉండ్రాజవరం మండలం ఉండ్రాజవరం గ్రామం లో మే 1వ. తేదీన ప్రారంభం కానున్న ఆలయ ప్రారంభోత్సవానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి ఆహ్వానం అందించారు. ఈ సందర్భంగా నిడదవోలు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్, తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ బూరుగుపల్లి శేషారావు మరియు బిజెపి నేత అనాలియో బంతిజే కలిసి సీఎం చంద్రబాబు నాయుడు ను కలిశారు.ఈ సందర్భంగా రాష్ట్ర భౌద్ధ సంస్కృతిక వారసత్వం ప్రోత్సాహం ఆలయ నిర్మాణం పురోగతిని సీఎం చంద్రబాబు కి వివరించారు. ఈ కార్యక్రమంలో పలువురు నేతలు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించాలి

**- అధికారులకు కమిషనర్ ఎన్ వి వి సత్యనారాయణ ఆదేశాలు...**




**కాకినాడ (మనసులో మాట) ఏప్రిల్ 13..** పిజిఆర్ఎస్ కార్యక్రమంలో వచ్చిన ప్రజా అర్జీలను వేగవంతంగా పరిష్కరించే దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలని నగర పాలక సంస్థ కమిషనర్ ఎన్ వి వి సత్యనారాయణ ఆదేశించారు. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పీ జీ ఆర్ ఎస్ ) కార్యక్రమం ఈ సోమవారం కూడా నగర పాలక సంస్థ కార్యాలయంలో యథావిధిగా జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ సత్యనారాయణ పాల్గొని స్వయంగా ప్రజల నుండి అర్జీలు స్వీకరించి వారి సమస్యలను తెలుసుకున్నారు.

డ్రైనేజీ సమస్యలు, వీధిలైట్లు, అక్రమ నిర్మాణాల తొలగింపు వంటి వివిధ అంశాలపై ప్రజలు తమ సమస్యలను తెలియజేశారు. మొత్తం 12అర్జీలు అందగా, వాటిని త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత విభాగాధికారులకు కమిషనర్ సూచించారు. అంతకుముందు నిర్వహించిన డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమంలో ఇద్దరు ఫోన్ ద్వారా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకుని వచ్చారు.ఈ కార్యక్రమంలో అతనపు కమిషనర్ కేటీ సుధాకర్,డిప్యూటీ కమిషనర్ కే శ్రీనివాస్ ఎస్ ఈ పి వెంకట్రావు, డిసిపి కే కృష్ణారావు. టిపిఆర్వో శైలజ, ఈ ఈ కనకారావు, మేనేజర్ శిరీష్ కుమార్ సచివాలయ ఉద్యోగులుతదితర అధికారులు పాల్గొన్నారు.

### ఆస్తి పన్ను చెల్లింపుదారులకు, గృహ యజమానులకు...

# రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన గొప్ప సదవకాశం

**- 2026 మార్చి 31 వరకు ఉన్న ఆస్తిపన్ను బకాయిలు పై... 50 శాతం వడ్డీ మాఫీ ను పొడిగిస్తూ 2026 ఏప్రిల్ 30వ తేదీలోగా ఏక మొత్తంలో చెల్లించుకునే సదవకాశం - 2026-27 ఆర్థిక సంవత్సరము యొక్క ఆస్తి, ఖాళీ స్థలాల పన్నులను...**

**- 2026 ఏప్రిల్ 30 లోగా చెల్లించిన వారికి 5 శాతం రిబేటు అవకాశం - కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్‌వివి సత్యనారాయణ**

**కాకినాడ (మనసులో మాట) ఏప్రిల్ 13..** కాకినాడపట్టణం లో నివసిస్తున్న వారు ఆస్తి పన్ను చెల్లింపు దారులకు, గృహ యజమానులకు రాష్ట్ర ప్రభుత్వం గొప్ప సదవకాశాలను కల్పించిందని, 2026 మార్చి 31 వరకు ఉన్న ఆస్తిపన్ను బకాయిలు పై 50 శాతం వడ్డీ మాఫీ ను పొడిగిస్తూ 2026 ఏప్రిల్ 30వ తేదీలోగా ఏక మొత్తంలో ఒకేసారి చెల్లించుకునే మరొక అవకాశాన్ని కల్పించిందని ఇంచార్జి కమిషనర్ ఎన్ వి వి సత్యనారాయణ సోమవారం తెలిపారు.అలాగే 2026-27 ఆర్థిక సంవత్సరమునకు సంబంధించి ఆస్తి, ఖాళీ స్థలాల పన్నులను 2026 ఏప్రిల్ 30 లోగా చెల్లించిన వారికి 5 శాతం రిబేటు ను కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులను జారీ చేసిందని, ఈ సదవకాశాలను కాకినాడ నగరపాలక సంస్థ పరిధిలో గల ఆస్తిపన్ను దారులు, గృహ యజమానులు తప్పకుండా వినియోగించుకోవాలని కాకినాడ పాల సంస్థ కమిషనర్ ఎన్. వి.వి. సత్యనారాయణ తెలిపారు. సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో పన్ను చెల్లింపు ఏర్పాటుచేసిన కౌంటర్లు కమిషనర్ ఎన్. వి.వి. సత్యనారాయణ, అదనపు కమిషనర్ కేటీ సుధాకర్, డిప్యూటీ కమిషనర్ కే. శ్రీనివాసులతో కలిసి సందర్శించారు. పన్ను చెల్లించేందుకు భారీగా ప్రజలు తరలి రావడంతో వారు కూర్చునేందుకు కుర్చీలను ఏర్పాటు చేశారు. పన్ను చెల్లింపు దారులు ఇబ్బందులు పడకుండా ఉండేందుకు అదనపు కౌంటర్లు కూడా కమిషనర్



సత్యనారాయణ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ సత్యనారాయణ మాట్లాడుతూ నగరపాలక సంస్థ పరిధిలోని గృహ యజమానులకు, ఆస్తిపన్ను చెల్లింపుదారులకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు. 2026 సంవత్సరం మార్చి 31 వ తేది లోగా ఆస్తిపన్ను బకాయిలు ఏక మొత్తము ఒకేసారి చెల్లించిన వారికి 50 శాతం వడ్డీను మాఫీ చేస్తూ ఉత్తర్వులు జారీచేసిన విషయం నగర ప్రజలకు విదితమేనని , ఈ సదవకాశం వినియోగించుకొన లేకపోయిన ఆస్తిపన్ను చెల్లింపుదారులకు మరొకసారి ఈ అవకాశం కల్పిస్తూ, సదరు గడువు 2026 సంవత్సరం ఏప్రిల్ 30 వ తేది వరకు పొడిగిస్తూ ప్రభుత్వం మెమో నెం. 3161714/సి2/2026 యం.ఎ.&యు.డి. (సి2) డిపార్టుమెంటు, తేది 01.04.2026 ద్వారా ఉత్తర్వులు జారీచేసియున్నారన్నారు.కావున, ఆస్తిపన్ను బకాయిదారులు అందరూ ఈ సదవకాశం వినియోగించుకొని కార్పొరేషన్కు చెల్లించవలసిన ఇంటిపన్ను , ఖాళీ స్థలాల పన్ను బకాయిలు 2026 ఏప్రిల్ 30 వ తేది లోగా చెల్లించి 50 శాతం వడ్డీ రాయితీ లబ్ధిని పొందవలసినదిగా ఆయన కోరారు.

అలాగే ఆంధ్రప్రదేశ్ మునిసిపల్ కార్పొరేషన్ల చట్టం 1955, సెక్షన్ 264 (3) అనుసరించి రాష్ట్ర ప్రభుత్వం 2026-27 ప్రస్తుత ఆర్థిక సంవత్సరము నకు సంబంధించిన ఆస్తి, ఖాళీ స్థలాల పన్నులను 2026 ఏప్రిల్ 30 లోగా చెల్లించిన వారికి 5 శాతం రిబేటు ను రాష్ట్ర ప్రభుత్వం కల్పించినదని, కావున ఆస్తిపన్ను చెల్లింపుదారులు, గృహ యజమానులు 2026-27 ప్రస్తుత ఆర్థిక సంవత్సరం అనగా 2026 ఏప్రిల్ 1 వ తేది నుండి 2027 సంవత్సరం మార్చి 31 వ తేది వరకు గల సంవత్సర కాలమునకు చెల్లించవలసిన ఆస్తి, ఖాళీ స్థలాల పన్నులను 2026 ఏప్రిల్ 30వ తేదీలోగా చెల్లించి తమ ఆస్తిపన్ను డిమాండ్ పై 5 శాతం రిబేటు ను పొందవలసినదిగా కమిషనర్ సత్యనారాయణ తెలియజేశారు...

కావున కాకినాడ నగర పరిధిలోని గృహ యజమానులు , ఆస్తిపన్ను చెల్లింపుదారులు ప్రభుత్వం వారు కల్పించిన ఈ సదావకాశములు వినియోగించుకొని కార్పొరేషన్కు చెల్లించవలసిన ఇంటిపన్నులు, ఖాళీ జాగా పన్నుల బకాయిలు వెంటనే చెల్లించి 50 శాతం వడ్డీ మినహాయింపును అలాగే ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఆస్తి , ఖాళీ స్థలాల పన్నుపై 5 శాతం రిబేటును పొంది నగర అభివృద్ధిలో భాగస్వాములు కావలసినదిగా కోరడమైనదన్నారు.

# తాగునీటి సమస్యపై ఫిర్యాదు వస్తే అధికారులపై కఠిన చర్యలు

## ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు

### అనధికార లేఅవుట్లపై ఎమ్మెల్యే ఆనందరావు సీరియస్.. నిబంధనలు అతిక్రమిస్తే లీగల్ నోటీసులు తప్పవు!

**అమలాపురం ( మనసులోమాట) ఏప్రిల్ 13:** అమలాపురం నియోజకవర్గంలోని ఏ ఒక్క గ్రామంలోనూ తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాల్సిన బాధ్యత అధికారులదేనని ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు స్పష్టం చేశారు. సోమవారం అమలాపురం పంచాయతీరాజ్ అతిథి గృహంలో పంచాయతీరాజ్ కార్యదర్శులు, ప్రత్యేక అధికారులు ఆర్.డబ్ల్యూ.ఎస్ అధికారులతో ఎమ్మెల్యే ఆనందరావు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అధికారుల పనితీరుపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. గతంలో అధికారులు వారం వారం వచ్చి పరిపాలనపై వివరణ ఇచ్చేవారని, కానీ ప్రస్తుతం నెలకోసారి కూడా కనిపించడం లేదని మండిపడ్డారు. ప్రభుత్వం ఒకటో తేదీనే జీతాలు ఇస్తున్నప్పుడు, ఉద్యోగులు కూడా అంతే బాధ్యతగా ప్రజలకు సేవ చేయాలని హితవు పలికారు. ముఖ్యంగా వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని తాగునీటి సరఫరాకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని, జూన్ 15 వరకు కాలువలు మూసివేసే అవకాశం ఉన్నందున చెరువులను నీటితో నింపాలని ఆదేశించారు. నీటి సమస్య పరిష్కారానికి అవసరమైన నిధుల కోసం 15 రోజుల్లోగా హౌస్ టాక్స్ వసూలు




పూర్తి చేయాలని, తాగునీటి విషయంలో తనకు ఒక్క ఫోన్ కాల్ వచ్చినా సంబంధిత కార్యదర్శే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. నియోజకవర్గంలోని పేరూరు, కామనగరువు, భట్నవిల్లి , బండారులంక వంటి అనేక గ్రామాల్లో ఉన్న అనధికార లేఅవుట్లపై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. నిబంధనలకు విరుద్ధంగా గతంలో ప్లాన్ అప్రూవల్స్ ఇచ్చిన కార్యదర్శుల డేటా సేకరించాలని, వారికి లీగల్ నోటీసులు పంపుతామని తెలిపారు. (ఎల్ఆర్ఎస్) ద్వారా వచ్చే ఆదాయంలో 50 శాతం నిధులు తిరిగి పంచాయతీలకే వస్తాయని, కాబట్టి ఎంపీడీవోలు దీనిపై ప్రత్యేక దృష్టి సారించి ఆదాయ వనరులను పెంచాలని సూచించారు.

తాగునీటితో పాటు పారిశుధ్యం, విద్యుత్ సమస్యలపై కూడా అధికారులు అలసత్వం వహించకూడదని ఎమ్మెల్యే కోరారు. దోమల నివారణకు బ్లీచింగ్, ఫాగింగ్ వంటి చర్యలు చేపట్టాలని, విష జ్వరాలు ప్రబలకుండా చూడాలని ఆదేశించారు. వీధి దీపాలు, వంగిపోయిన స్తంభాల సమస్యలను విద్యుత్ శాఖ అధికారులతో సమన్వయం చేసుకుని వెంటనే పరిష్కరించాలన్నారు. ఉపాధి హామీ పథకంలో భాగంగా మ్యాన్ డేస్ టార్గెట్‌ను ఈ వేసవిలోనే పూర్తి చేయాలని, అలాగే 'సూర్య ఘర్' పథకం కింద ప్రతి ఇంటిపై సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేసుకునేలా ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచించారు. రానున్న లోకల్ బాడీ ఎన్నికల ఫలితాలు అధికారుల ప్రస్తుత పరిపాలనపైనే ఆధారపడి ఉంటాయని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలని తెలిపారు. 15 రోజుల తర్వాత మళ్లీ సమీక్ష నిర్వహిస్తానని, అప్పటికి పన్నుల వసూలు, తాగునీటి పనులపై స్పష్టమైన నివేదికలతో రావాలని ఎమ్మెల్యే ఆనందరావు అధికారులను ఆదేశించారు.

ఈ సమావేశంలో అముడా చైర్మన్ అల్లాడ స్వామినాయుడు అమలాపురం మండల టిడిపి అధ్యక్షులు చొల్లంగి సాయిబాబు ఉప్పలగుప్తం మండల టిడిపి అధ్యక్షులు అరిగేలా నానాజీ ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

KANCHARLA మనసులో మాట

ఆల్ ఇండియా క్రిస్టియన్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో దళిత క్రైస్తవుల రిజర్వేషన్ల అంశంపై

# పోరాటం మరింత ఉధృతం



కాకినాడ (మనసులో మాట) ఏప్రిల్ 13.. ఆల్ ఇండియా క్రిస్టియన్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో దరిద్ర క్రైస్తవుల రిజర్వేషన్ విషయంలో తమ పోరాటాన్ని ఉధృతం చేస్తామని ఫెడరేషన్ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ జార్జ్ శ్రీమంతుల ఘాటైన వ్యాఖ్యలు చేశారు. సోమవారం స్థానిక తొమ్మిదవ డివిజన్ గుడారిగుంట విడుదల టెంపుల్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన క్రైస్తవ జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యుల రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి పాస్టర్ రాజాజీ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆలిడియా క్రిస్టియన్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ జార్జ్ శ్రీమంతుల మాట్లాడుతూ దళిత క్రైస్తవుల రిజర్వేషన్ల రద్దు అనేది సామాజిక న్యాయంపై ప్రత్యక్ష దాడిగా అభివర్ణించిన ఆయన, అన్ని క్రైస్తవ సంఘాలను ఒకే వేదికపైకి తీసుకువచ్చి పార్లమెంట్‌లో ప్రత్యేక బిల్లు ఆమోదేశవ్యాప్తంగాదం పొందే వరకు ఉద్యమాన్ని ఆపేది లేదని స్పష్టం చేశారు. మతం మారిన వెంటనే రిజర్వేషన్ హక్కులు కోల్పోవడం అనేది దారుణమైన అన్యాయం. ఇది రాజ్యాంగ సమానత్వ సూత్రాలకు విరుద్ధం" అని ఆవేదన వ్యక్తం చేశారు. మత స్వేచ్ఛను హామీ ఇస్తున్న దేశంలో, మతం మారేందుకు చట్టబద్ధమైన హక్కు ఉన్నప్పటికీ, కుల వివక్ష నుండి విముక్తి పొందేందుకు చట్టపరమైన మార్గం ఎందుకు లేదని ఆయన ప్రశ్నించారు. "మతం మారితే కులం పోతుందా? సమాజంలో ఎదురవుతున్న వివక్ష అంతమవుతుందా? వాస్తవానికి పేర్లు మారినా పరిస్థితులు మారడం లేదు" అంటూ ప్రస్తుత వ్యవస్థపై విమర్శలు గుప్పించారు. పాస్టర్ రాజాజీ మాట్లాడుతూ మాట్లాడుతూ, ఈ సమస్య కేవలం ఒక మతానికి పరిమితం కాదని, ఇది సామాజిక న్యాయం, మానవ హక్కుల అంశమని పేర్కొన్నారు. దళిత క్రైస్తవుల హక్కుల సాధన కోసం ఉద్యమాన్ని విస్తరించడంతో పాటు, అవసరమైతే భారీ నిరసనలు, చట్టపరమైన పోరాటాలు కూడా చేపడతామని హెచ్చరించారు. పివి రావు మాల మహానాడు నాయకులు పందు అశోక్ కుమార్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి, దళిత క్రైస్తవులకు న్యాయం చేసే విధంగా చట్టపరమైన మార్పులు తీసుకురావాలని ఫెడరేషన్ డిమాండ్ చేసారు. లేదంటే దేశవ్యాప్తంగా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేసి, ప్రజాస్వామ్య పద్ధతుల్లో పోరాటాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బుంగ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## తిరుమలాయపాలెంలో శ్రీ వరాహ లక్ష్మీ నృసింహ స్వామి వారి నిజరూప దర్శనం



గోకవరం (మనసులో మాట), ఏప్రిల్ 13 : గోకవరం మండలం తిరుమలాయ పాలెం గ్రామంలో స్వయంభు క్షేత్రమైన శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి వారి నిజరూప దర్శనం ఏటా వైశాఖ శుద్ధ తృతీయ (అక్షయ తృతీయ) రోజున జరుగుతుందన్నారు. ఈ నెల 20 (సోమవారం) న ఉదయం 3 గంటల నుండి ఈ అరుదైన చందనోత్సవం ప్రారంభమవుతుందన్నారు. సంవత్సరం పొడవునా చందన లేపనంతో ఉండే స్వామి, ఈ రోజున నిజరూపంలో భక్తులకు దర్శనమిస్తారన్నారు. స్వామి వారి పై ఉన్న చందనాన్ని తొలగించి, ఆపై భక్తులకు నిజరూప దర్శనం కల్పిస్తారన్నారని ఆలయ అభివృద్ధి కమిటీ నిర్వాహకులు కోడూరి శ్రీనివాస్, బోనం వెంకటేశ్వర్లు తెలిపారు.

**తొలిసారిగా 10మంది భక్తులు స్వామి వారి దీక్ష**

శ్రీ వరాహ లక్ష్మీ నృసింహ స్వామి వారి నిజరూప దర్శనం ఈనెల 20వ తేది సోమవారం చందన యాత్ర కార్యక్రమం ఉంటుందని అందులో భాగంగా మొట్టమొదటిసారిగా ఆ గ్రామానికి చెందిన పలువురు భక్తులు స్వామి వారి దీక్ష తీసుకున్నారు. కోడూరి శ్రీనివాస్, బోనం వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఈ సంవత్సరం స్వామివారి ఆలయంలో 10 మంది భక్తులతో దీక్ష ప్రారంభించడం జరిగిందన్నారు. దీక్ష తీసుకున్న వారిలో బోనం వెంకటేశ్వర్లు, కోడూరి శ్రీనివాస్, పేర్ల వాసు, వల్లేపల్లి రాంబాబు, కురుడు వీరబాబు, వల్లపు శెట్టి మణికంఠ, జల్లూరి సతీష్, బత్తుల తాతారావు, వల్లేపల్లి పెద్ద కాపు, వల్లేపల్లి వీర వేణి స్వామి వారి దీక్షను తీసుకున్నారు. స్వామి వారి నిజరూప దర్శనం రోజు దీక్ష విరమణ చేస్తామన్నారు

## బకాయి వేతనాలకై కంటింజెంట్ వర్కర్ల రిలే దీక్షలు

**- 16 నెలల బకాయిలు చెల్లించాలని డిమాండ్**




కాకినాడ (మనసులో మాట) ఏప్రిల్ 13.. కంటెంజెంట్ వర్కర్ల బకాయి వేతనాలు కోరుతూ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం వద్ద సిఐటియు ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలను సిఐటియు జిల్లా అధ్యక్షులు దువ్వ శేషబాబ్జి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ

16 నెలల నుండి వేతనాలు లేకపోతే ఎలా బ్రతుకాలనీ ఆయన ప్రశ్నించారు. కంటింజెంట్ వర్కర్లు గత 20 సంవత్సరాల నుండి తక్కువ వేతనం నాలుగు వేల రూపాయలతో పనిచేశారని, 2024 జూలై నెల నుండి 16000 వేతనం చేస్తూ ఇచ్చిన జీవోను ఇంత వరకు అమలు చేయలేదని, అప్పటి నుండి అసలు వేతనాలు ఇవ్వకుండా ఈ ముగ్గురు కంజెన్ టెంట్ వర్కర్ల పట్ల అధికారుల నిర్లక్ష్య వైఖరి దుర్మార్గమన్నారు. వేతనం ఇవ్వాలని అనేకసార్లు జిల్లా అధికారులను కలిసినా ఫలితం లేకపోయిందని వాపోయారు. ఇదే క్రమంలో జనవరి 19వ తేదీన జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ గారిని కలిసి వినతి పత్రం ఇవ్వగా, ఆయన డి టి వో గారితో మాట్లాడి పది రోజుల్లో వీళ్ళ వేతనాలు ఇవ్వాలని ఆదేశాలు ఇచ్చినా జిల్లా అధికారులు పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం లో పనిచేస్తున్న జిల్లా అధికారిణి లక్షల్లో జీతాలు తీసుకుంటూ, సమస్య పరిష్కరించమని కోరిన క్రింది స్థాయి వర్కర్ల దగ్గర లంచాలు తీసుకోవటం దారుణం అన్నారు. తక్షణమే పెండింగ్లో ఉన్న వేతనాలు చెల్లించాలని, యధాత ధంగానే వారి పనిని వారు చేసుకునే విధంగా చూడాలని, అవినీతికి పాల్పడిన అధికారిణిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మెడికల్ అండ్ హెల్త్ యూనియన్ నాయకులు, ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు మద్దతు తెలియజే శారు. సాయంత్రం ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రమళ్ల పద్మ నిమ్మరసం ఇచ్చి మొదటిరోజు దీక్షలను విరమింపచేశారు. ఈ రిలే నిరాహార దీక్షలో అంబటి బాబులు, ఎర్రం శెట్టి నూకరాజు, శ్రీరామ్ దుర్గ పాల్గొన్నారు.



నేటి నుంచి కృప సన్నిధి మినిస్ట్రీస్ వారి

## ఏసుక్రీస్తు సువార్త స్వస్థత సభలు

ఆకివీడు, (మనసులో మాట) ఏప్రిల్ .14 : ఆకివీడు మండలం చిన్న కాపవరం లో ఉన్న కృపా సన్నిధి మినిస్ట్రీస్ వారి నిర్వహించు,ఏసుక్రీస్తు సువార్త స్వస్థత మహాసభలు నిర్వహిస్తున్నట్లు దైవజనులు కృప శేఖర్,తెలిపారు. ఈ సువార్త స్వస్థత సభలకు ముఖ్య వాక్య ఉపదేశికులుగా పాస్టర్ జేమ్స్,డిజైర్ ఆఫ్ క్రైస్ట్ వేట్లపాలెం, పాస్టర్ సిహెచ్ యోబు,బేతేలు ప్రేయర్ మినిస్టర్స్ చోడవరం,పాస్టర్ జార్జ్ బుష్ ,ఉయ్యూరు. ప్రసంగించేదరని ప్రత్యేక పాటలు మరియు సాక్ష్యం సహోదరులు కీర్తన,సంకీర్తన, అందించెదరని తెలిపారు. 14, 15 ,16, తేదీలలో ప్రతిరోజు సాయంత్రం 6 గంటలకు సభలో ప్రారంభిస్తారని, ఈ సువార్త సభలు ఆకివీడు మండలం చిన్న కాపురం లో నాతిరెడ్డి అన్నవరం, స్థలంలో నిర్వహిస్తామని ఆకివీడు మండల యూ.పీ.ఎఫ్ ప్రార్ధన సహకారంతో ఈ మీటింగ్లు నిర్వహించబడతాయని అందరూ వచ్చి ఆత్మీయ మేలులు పొందాలని,ఈ సందర్భంగా తెలిపారు.

## అనపర్తి వీర్రాజు మామిడి బీటీ రోడ్డు పనులు పరిశీలించిన ఎమ్మెల్యే నల్లమిల్లి



అనపర్తి (మనసులో మాట) ఏప్రిల్ 13: అనపర్తి లో 80 లక్షల రూపాయలతో అనపర్తి ఎర్ర కాలువ వంతెన నుండి వీర్రాజుమామిడి వరకు, నిర్మిస్తున్న బి.టి రోడ్ నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి. ఈ కార్యక్రమంలో అనపర్తి మండల,టౌన్ కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

## పీజీఆర్ఎస్ కి 30 అర్జీలు




పిఠాపురం,( మనసులో మాట) ఏప్రిల్ 13: పిఠాపురం ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ (పాడా) కార్యాలయంలోసోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ప్రజల నుండి 30 అర్జీలను స్వీకరించారు. పాడా పీడీ డాక్టర్ ఎన్. శివరాంప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఏపీడీ వసంత మాధవి పాల్గొని వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఏపీడీ మాట్లాడుతూ.. అందిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి, త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అర్జీల నమోదు మరియు వాటి స్థితిగతుల గురించి తెలుసుకోవాలనుకునే వారు నేరుగా 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నామా కనకారావు వివిధ శాఖల ప్రభుత్వాలు అధికారులు అర్జీదారులు పాల్గొన్నారు.



## మనసులో మాట దినపత్రిక ఎండిని అభినందించాల్సిందే ఎస్పీ రాహుల్ మీనా

**అమలాపురం(మనసులో మాట) ఏప్రిల్ 13 :** ప్రస్తుతం డిజిటల్ మీడియా రంగం నడుస్తున్న కాలంలో ప్రధాన పత్రికలకు ధీటుగా మనసులో మాట దినపత్రిక ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో ప్రచురించేందుకు రూపుదిద్దు కుంటున్న పత్రికను ప్రజల్లోకి తీసుకు వస్తున్న ఎడిటర్, ఎండి కంచర్ల అచ్యుతరావును అభినందించ వలసిందేనని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్పీ రాహుల్ మీనా అన్నారు. సోమవారం మనసులో మాట దినపత్రిక ను ఎస్ పి కార్యాలయంలో ఎస్పీ రాహుల్ మీనా చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పత్రికా రంగంలో ఒక పత్రికను నడాపాలంటే చాలా సాహసం చేయాలన్నారు. ప్రస్తుతం ఈనాడు, సాక్షి ,ఆంధ్రజ్యోతి పత్రికలు మాత్రమే ప్రచురిత మవుతున్నాయని మనసులో మాట దినపత్రిక వాటికి సమానంగా ఉందన్నారు. ప్రజల సమస్యలు పత్రిక రూపంలో బయటకు వస్తేనే అధికారులు ఆ సమస్యల పరిష్కారంపై దృష్టి పెడతారని పత్రికా విలేకరులు సమస్యలపైనే దృష్టి పెట్టాలని ఆయన సూచించారు. ప్రస్తుతం మనసులో మాట దినపత్రికను చూస్తే భవిష్యత్తులో ఈ పత్రిక ప్రజల మన్ననలు పొందుతుందని ఎస్పీ రాహుల్ మీనా అభిప్రాయపడ్డారు.

### శభాష్ జగన్ బెంగళూరు

## ప్యాలస్ ఒక్కటే శ్రేయస్కరం

### - మండల టిడిపి ప్రధాన కార్యదర్శి గునిపే భరత్



**గోకవరం (మనసులో మాట), ఏప్రిల్ 13 :** శభాష్ జగన్!! నీ పాదయాత్ర నీ నంగనాసి మాయమాటలు ప్రజల నమ్మడం లేదు... 2029లో కూడా కూటమి ప్రభుత్వమే అ ది. కా ం ం లో ఉంటుందని నీకు బెంగళూరు ప్యాలస్ ఒక్కటే శ్రేయస్కరం అని గోకవరం మండలం తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి గునిపే భరత్ అన్నారు. సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జగన్ స్వంత చెల్లి కట్టిన చీరను విమర్శించడంతో పాటు తల్లిని చెల్లిని మానసిక క్షోభకు గురి చేసిన జగన్ కు మహిళల కోసం మాట్లాడే అర్హత లేదన్నారు. జగన్ అధికారంలోకి వచ్చేస్తున్నట్లు, అందరి అంతు చూసేస్తానని మాట్లాడే తీరు పార్టీలో ఉన్న ఆ "నలుగురు" కార్యకర్తలు పార్టీ ఫిరాయించకుండా ఉంటారని వాళ్లకు ఒక భ్రమ కల్పించడం కోసమేలా ఉందన్నారు. జగన్ పాలనలోనే మహిళలకు, దళితులకు, ఇతర సామాజిక వర్గాలకు భద్రత లేదని, ఏ పథకాన్ని కూడా జగన్ నెరవేర్చలేదని, అభివృద్ధి శూన్యమని మండలం తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి గునిపే భరత్ ఆరోపించారు. జగన్ పాలనలో నాసిరకం మద్యశీతో అమాయకుల ప్రాణాలు తీశారని, లిక్కర్ మాఫియాకి డాన్ గా రాష్ట్ర పాలన సాగించిన ఘనత జగన్ కే దక్కుతుందన్నారు. శభాష్ జగన్!! నీ పాదయాత్ర నీ నంగనాసి మాయమాటలు ప్రజల నమ్మడం లేదన్నారు. జగన్ మోకాలు మీద నడిచిన ప్రజలు నమ్మరని, 2029లో కూడా కూటమి ప్రభుత్వమే అధికారంలోకి వస్తాదని, బెంగళూరు ప్యాలస్ ఒక్కటే జగన్ కు శ్రేయస్కరమని గోకవరం మండలం తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి గునిపే భరత్ ఎద్దేవా చేశారు

# అలసత్వం చూపితే చర్యలు తప్పవు

### పీజీఆర్ఎస్ లో సమస్యలు సత్వరమే పరిష్కరించండి - పీజీఆర్ఎస్, రెవెన్యూ క్లినిక్ లో 183 అర్జీలు స్వీకరణ - కలెక్టర్ కీర్తి చేకూరి



**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఏప్రిల్ 13:** ప్రజా ఫిర్యాదుల పరిష్కారం వేదికలో వచ్చిన అర్జీల పరిష్కారంలో అలసత్వం చూపుతున్న అధికారులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి తెలియజేశారు సోమవారం పీజీఆర్ఎస్, రెవెన్యూ క్లినిక్ లో జాయింట్ కలెక్టర్ మేఘ స్వరూప్ తో కలసి అర్జీలను స్వీకరించారు.

అనంతరం జిల్లా అధికారులతో అర్జీల పరిష్కార విధానం, పెండింగ్, ఐవీఆర్ఎస్ ఫీడ్ బ్యాక్ తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ పీజీఆర్ఎస్ కింద వచ్చిన అర్జీలను పరిష్కరించడంలో అలసత్వం వహిస్తున్న జిల్లాలో ప్రభుత్వ శాఖల జాబితా ముఖ్యమంత్రి కార్యాలయ పీజీఆర్ఎస్ విభాగం నుండి పంపడం జరిగిందన్నారు. ఆయా శాఖల అధికారులను ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యానికి గల కారణాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం జేసీ మాట్లాడుతూ మేఘా స్వరూప్ శాఖల వారి అర్జీలను విశ్లేషణ చేసి, ఆయా అధికారులు విధి నిర్వహణ విషయంలో ప్రవర్తనాపరమైన, విధాన పరమైన లోటుబాట్లు ఉన్నట్లు గుర్తించడం జరిగిందన్నారు. వెంటనే వాటిని సరిదిద్దుకోవాలని ఆదేశించారు. ప్రతి అధికారీ అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి, అర్జీదారుడు నూరు శాతం సంతృప్తి చెందే విధంగా పరిష్కారం చూపించాలని స్పష్టం చేశారు. అధికారులు ఫిర్యాదులు బియాండ్ ఎస్ ఎల్ ఏ వెళ్ళిన తర్వాత హడావిడిగా అర్జీల పరిష్కారం పై చర్యలు తీసుకునే విధానాన్ని మార్చుకోవాలని.. ఏ రోజు వచ్చిన వాటిని ఆ రోజు చూస్తే పరిష్కారానికి తగిన సమయం ఉంటుందని సూచించారు. సంబంధిత అధికారి అర్జీ అందిన వెంటనే తమ క్రింది స్థాయి అధికారులకు సూచనలు ఇస్తూ ఎప్పటికప్పుడు వాటి పరిష్కారాన్ని పర్యవేక్షిస్తూ నూరు శాతం పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అధికారులు తమకు అందిన అర్జీ తమ పరిధిలో రానప్పుడు ఆ అర్జీని సంబంధిత అధికారికి పంపే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అలా కాకుండా అర్జీ సమర్పించడంలో విధానపరమైన సమస్యలు ఉంటే సంబంధిత అధికారులకు వివరించాలన్నారు. అలాగే రెవెన్యూ క్లినిక్ లో వచ్చిన అర్జీల పరిష్కారానికి సంబంధిత రెవెన్యూ అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. అలాగే తమ వద్ద ఉన్న పెండింగ్ పిటిషన్లపై వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం జాయింట్ కలెక్టర్ పట్టాదారు పాస్ పుస్తకాలు, మ్యుటేషన్స్ కరెక్షన్స్, తదితర రెవెన్యూ అంశాలపై జిల్లాలోని తహసీల్దార్లతో సమీక్ష నిర్వహించి, పలు సూచనలు చేశారు. రెవెన్యూ క్లినిక్ 78 , పంచాయతీ రాజ్ 44 , పోలీసు 23, పురపాలక పరిపాలన 8 ఇతర శాఖలకు చెందిన 30 అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంలో జిల్లా రెవెన్యూ అధికారి టీ సీతారామ మూర్తి, సీపీవో ఎల్ అప్పల కొండ, డీ ఎల్ డీ వో లు పీ వీణాదేవి, ఏ స్లివా రెడ్డి, సీఐ గణేష్, ఇతర జిల్లా అధికారులు హాజరయ్యారు.

# అంబేద్కర్ జయంతి వేడుకలకు ఏర్పాట్లు పూర్తి



**కోటనందూరు (మనసులో మాట) ఏప్రియల్ 13,** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు తుని నియోజకవర్గంలో వాడవాడలా నిర్వహించాలని మాజీ ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడు ఆదేశాలకు అనుగుణంగా కూటమి నాయకులు ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రభుత్వ విఫ్ యనమల దివ్య పర్యవేక్షణలో కూటమి శ్రేణులు బాబాసాహెబ్ అంబేద్కర్ కు ఘన నివాళ్ళు అర్పించే కార్యక్రమాలు అన్ని గ్రామాల్లో నిర్వహించనున్నారు.ఇక నియోజకవర్గ స్థాయిలో తుని పట్టణంలో అత్యంత అట్టహాసంగా నిర్వహణకు జిల్లా టీడీపీ ఉపాధ్యక్షుడు యినుగంటి సత్యనారాయణ ఆధ్వర్యంలో కూటమి దళిత నేతలు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు.అంబేద్కర్ జయంతి వేడుకలకు ముఖ్య అతిథిగా విచ్చేసి ఎమ్మెల్యే యనమల దివ్య భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పిస్తారు.అనంతరం గాంధీ సత్రంలో జరిగే అంబేద్కర్ జయంతి సభకు హాజరై కేక్ కట్ చేస్తారు.అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే యనమల ప్రారంభిస్తారు.గొల్ల అప్పారావు సెంటర్లో జరిగే అంబేద్కర్ జయంతి వేడుకల ఏర్పాట్లను సీనియర్ నేతలు యినుగంటి సత్యనారాయణ,యనమల లక్ష్మణరావు, పరవాడ తాతబాబు,మోతుకూరి వెంకటేష్ ,కుక్కడపు బాలాజీ, దంతులూరి శ్రీనివాసరాజు, అల్లు రాజు దళిత నేతలు లంక సునీల్,బోడపాటి శ్రీను, కూరపాటి రఘు,సిద్ధాంతపు సత్తిబాబు బోడపాటి అప్పారావు, సాకా సుభద్ర రావు,ఆరుగుల కృష్ణ,దిబ్బ గోవిందు,బోడపాటి షైరాబాన్,దాసరి నాగరాజు, బోడపాటి కిరణ్, బంగారు నాగేశ్వర్రావు లతో కలిసి పరిశీలించారు.

# ప్రముఖ గాయని ఆశాభోంస్లే మృతి

### గాయకులు వరసాల, ఉంగరాల సంతాపం



**గోకవరం (మనసులో మాట), ఏప్రిల్ 13 :** ఆశాభోంస్లే మృతి సినీ రంగానికి, కళారంగానికి తీరని లోటని గోకవరం గ్రామానికి చెందిన గాయకులు వరసాల ప్రసాద్, ఉంగరాల ఆదివిష్ణు అన్నారు. కళకు కులము, మతం, ప్రాంతం, భాష ఎది అడ్డు రాదన్నారు. దేశంలో లక్షలాదిమంది అభిమానులను సంపాదించుకున్న ఆశాభోంస్లే జీవితం నిరూపించి ందన్నారు. 1933 సెప్టెంబర్ 8న మహారాష్ట్రలోని సాంగ్లీ జిల్లాలో ఒక గ్రామంలో జన్మించిన ఆశాభోంస్లే చిన్నతనం నుండి గాయని అవ్వాలని పట్టుదలతో కృషిచేసి సినిమా రంగంలో అవకాశాలు దక్కించుకొని బాలీవుడ్లో తిరుగులేని గాయనిగా వేలాది పాటలు పాడి అనేక భాషలలో పాటలు పాడి సినీ నేపథ్య గాయనిగా దేశంలోనే ప్రముఖ గాయనిగా పేరు ప్రఖ్యాతులు పొందారన్నారు. తెలుగు భాషలో అనేక పాటలు పాడి దేశవ్యాప్తంగా అనేక భాషలలో పాటలు పాడి దేశమంతా తన ప్రతిభా పాటవాలతో శ్రోతలను ఇప్పించినటువంటి మధుర గాయని, అమర గాయని ఆశాభోంస్లే అని ఆమె మరణం యావత్ భారత సినీ రంగానికి తీరని లోటని, కళాభిమానులందరికీ బాధాకరమని పేర్కొన్నారు





ఎంఈఓ–గా ఎస్.కె. నగీన్ బాధ్యతల స్వీకరణ

పిఠాపురం, (మనసులో మాట) ఏప్రిల్ 13 : పిఠాపురం మండల విద్యాశాఖాధికారి (1) గా ఎస్.కె. నగీన్ సోమవారం స్థానిక కార్యాలయంలో పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు కాకినాడలోని పి.ఆర్. ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో గణిత ఉపాధ్యాయురాలుగా సేవలందించిన ఆమె, పదోన్నతి పై ఇక్కడకు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మండలంలో విద్యా వ్యవస్థ బలోపేతానికి, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాల మెరుగుదలకు తన శాయశక్తులా కృషి చేస్తానని తెలిపారు. ఉపాధ్యాయులు, అధికారులు సమన్వయంతో పనిచేసి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని కోరారు. బాధ్యతలు స్వీకరించిన నగీన్‌ను పలువురు ఉపాధ్యాయులు, విద్యాశాఖ సిబ్బంది కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## కాకినాడ కలెక్టరేట్లో నారీ శక్తి వందన సమ్మేళనం వీడియో కాన్ఫరెన్స్



**కాకినాడ (మనసులో మాట) ఏప్రిల్ 13..** న్యూఢిల్లీ లోని విజ్ఞాన్ భవన్ లో సోమవారం భారత ప్రభుత్వం నిర్వహించిన నారీ శక్తి వందన్ సమ్మేళన్ కార్యక్రమాన్ని కాకినాడ కలెక్టరేట్ లో వివిధ విభాగాల్లో పని చేస్తున్న మహిళా ఉద్యోగులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వీక్షించారు. దేశ వ్యాప్తంగా వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు, ఉన్నత శిఖరాలను అధిరోహించిన మహిళలు ప్రభుత్వం, విద్యారంగం, శాస్త్ర సాంకేతిక, క్రీడలు, వ్యాపార రంగం, మీడియా, సామాజిక సేవ, సాంస్కృతిక రంగాల ప్రతినిధులు పాల్గొన్న ఈ నారీ శక్తి వందన్ సమ్మేళన్ కార్యక్రమంలో భారత దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ హాజరై, సభను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టరేట్ ఏవో ఎస్ రామ్మోహన్, ఇతర మహిళా ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## కోలాహలంగా జోడుగుళ్ళ ప్రారంభోత్సవం



**పెద్దాపురం (మనసులో మాట) ఏప్రిల్ 13;** ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో ప్రసిద్ధి చెందిన పెద్దాపురం మండలం కట్టమూరు గ్రామంలో జోడుగుళ్ల ప్రారంభోత్సవం వేడుకలు సోమవారం అంగరంగ వైభవంగా జరిగాయి. దేవాదాయ ధర్మాదాయ శాఖ ఈవో కట్నం జగన్మోహన్ శ్రీనివాసరావు ఆలయ కమిటీ చైర్మన్ దుల్ల మల్లేశ్వరి నాగేంద్ర ఆధ్వర్యంలో జరిగిన శ్రీ కేశవ పట్టాభి రామస్వామి ఆలయ పునః ప్రతిష్ట వేడుకలకు పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప, డిసిసిబి చైర్మన్ తుమ్మల రామస్వామి బాబు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. వేద పండితులు ప్రతిష్ట హోమ పూజలను నిర్వహించారు. ఆలయం అన్న ప్రసాద వితరణ చేశారు. కూటమి నేతలు పాల్గొన్నారు

# ప్రజా సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

### - డ్రెయినేజీ సమస్యల శాశ్వత పరిష్కారానికి చర్యలు - 8వ డివిజన్‌లో ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్



**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఏప్రిల్ 13:** ప్రజా సమస్యల పరిష్కారంలో రాజీపడేది లేదని, కూటమి ప్రభుత్వం ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు అందించడమే ధ్యేయంగా పనిచేస్తోందని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) స్పష్టం చేశారు. టీటీడీ కల్యాణ మండపాన్ని ఆనుకుని ఉన్న చర్చ్ రోడ్డులో నగర టీడీపీ అధ్యక్షుడు మజ్జి రాంబాబు, గౌతమి జీవ కారుణ్య సంఘం అధ్యక్షుడు వర్రే శ్రీనివాసరావు తదితర నాయకులు, నగర పాలక సంస్థ ఇంజినీరింగ్ అధికారులతో కలిసి పర్యటించిన ఎమ్మెల్యే వాసు, స్థానికులకు ఇబ్బందిగా మారిన రోడ్లు, డ్రెయినేజీ వ్యవస్థను క్షుణ్ణంగా పరిశీలించి అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నగరంలోని పలు ప్రాంతాల నుంచి వచ్చే డ్రెయినేజీ నీరు 8వ వార్డులో హోల్డ్ కావాల్సిన పరిస్థితి ఉందని, అందువల్ల ఈ వార్డు డ్రెయినేజీ పరంగా అత్యంత కీలక ప్రాంతంగా మారిందన్నారు. గత ప్రభుత్వాల నిర్లక్ష్యంతో సంవత్సరాలుగా పేరుకుపోయిన సమస్యలను కూటమి ప్రభుత్వం ఒక్కొక్కటిగా పరిష్కరిస్తోందని అన్నారు. గతంలో గంటల తరబడి నిలిచిపోయే డ్రెయినేజీ నీరు ప్రస్తుతం 10 నిమిషాల్లోనే బయటకు వెళ్లే స్థాయికి తీసుకొచ్చామని, ఇప్పటికే ప్రధాన డ్రెయిన్లు, కనెక్టింగ్ డ్రెయిన్లు, సిమెంట్ రోడ్ల నిర్మాణం చేపట్టడం వల్ల గణనీయమైన మార్పు కనిపిస్తోందన్నారు. ఇంకా సమస్య పూర్తిగా పరిష్కారం కావాలంటే కొన్ని కీలక ప్రాంతాల్లో డ్రెయినేజీ విస్తరణ అవసరమని, ఇందు కోసం రూ.80 లక్షల అభివృద్ధి పనులను ప్రతిపాదిస్తున్నట్లు తెలిపారు. ఈ పనులు పూర్తయితే 8వ వార్డులో డ్రెయినేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని అన్నారు. కాగా ఆ ప్రాంతం కమర్షియల్ హబ్‌గా మారడంతో హాస్పిటల్స్, వ్యాపార సముదాయాలు పెరిగినా పార్కింగ్ నిబంధనలు అమలు చేయడంలో కొంతమంది నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారని ఎమ్మెల్యే అసంతృప్తి వ్యక్తం చేశారు. సెల్లార్ పార్కింగ్ సదుపాయాలు ఉండి కూడా వాహనాలను రోడ్లపై నిలిపివేయడం ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తోందన్నారు. టౌన్ ప్లానింగ్ అనుమతుల్లో ఉన్న నిబంధనలను ఖచ్చితంగా అమలు చేయాలన్నారు. తమ భవనాలకు వచ్చే ప్రజల వాహనాల బాధ్యత ఆయా యజమానులదే" అని స్పష్టం చేశారు. ప్రజల నుంచి వచ్చిన సూచనలు, అభిప్రాయాల ఆధారంగా ప్రాంతీయ అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేపడుతున్నామని, సమస్య ఎక్కడ ఉన్నా అక్కడికే వెళ్లి పరిష్కారం చూపే ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు.

# నేడు జరిగే అంబేద్కర్ జయంతి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

### - బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాలగ్రామ లక్ష్మీ ప్రసన్న




**అమలాపురం (మనసులోమాట) ఏప్రిల్ 13:** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి కార్యక్రమాల్లో బిజెపి నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాలగ్రామ లక్ష్మీ ప్రసన్న పేర్కొన్నారు. సోమవారం అమలాపురం ప్రెస్ క్లబ్ కార్యాలయంలో అమలాపురంలో జిల్లా కార్యవర్గ సమావేశం బీజేపీ జిల్లా అధ్యక్షులు అడబాల సత్యనారాయణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, జోనల్ ఇంచార్జి సాలగ్రామ లక్ష్మీ ప్రసన్న పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్( ఎస్ఐఆర్) గురించి వివరించారు. ప్రతీ పోలింగ్ బూత్ లో బీఎల్ఏ–2 లను నియమించాలని సూచించారు. అలాగే ఈ నెల 14 వ తేదీన జరిగే అంబేద్కర్ జయంతి ఉత్సవాలు అంబేద్కర్ కోనసీమ జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలని నాయకులకు సూచించారు. ప్రతీ గ్రామంలో ఉన్న నాయకులు, కార్యకర్తలు అందరూ ఈ వేడుకల్లో పాల్గొనాలని తెలిపారు. అలాగే పార్టీ నిర్వహించే కార్యక్రమాలు జనతా వారధి, మన్ కీ బాత్, చేరువ, మన ఊరు మన జెండా కార్యక్రమాలు ప్రజల లోకి తీసుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మానేపల్లి అయ్యాజీ వేమా, రాష్ట్ర అధికార ప్రతినిధి నల్లా పవన్ కుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలూరి సత్యానందం, జిల్లా ప్రధాన కార్యదర్శులు చీకరమిల్లి శ్రీనివాసరావు, కొపనాతి దత్తాత్రేయ, సీనియర్ నాయకులు ఆర్వీ నాయుడు, పలువురు జిల్లా పదాధికారులు, మండల అధ్యక్షులు, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## యువత క్రికెట్ బెట్టింగులకు

# దూరంగా ఉండాలి

### - లేకుంటే కట్టిన చర్యలు చేపడతాం! - ఆకివీడు ఎస్సై హనుమంత నాగరాజు



**ఆకివీడు, (మనసులో మాట) .ఏప్రిల్ 13 :** ఆకివీడులో యువతను ఉద్దేశించి సబ్ ఇన్స్పెక్టర్ హనుమంత నాగరాజు, మాట్లాడుతూ క్రికెట్ బెట్టింగ్లకు పాల్పడితే కట్టిన చర్యలు తీసుకుం టామని హెచ్చరించారు ఐపీఎల్ నేపథ్యంలో రాష్ట్రం వ్యాప్తంగా అక్కడక్కడ క్రికెట్ బెట్టింగ్ జరుగుతున్న సమాచార నేపథ్యంలో ఆకివీడు మండలం యువతను ఉద్దేశించి ఓ ప్రకటనలో విడుదల చేశారు,జీవితాలు నాశనం చేసుకోవద్దు అని తెలిపారు. క్రికెట్ బెట్టింగ్ వల్ల కుటుంబాలు చిన్నాభిన్నం అవుతున్నాయని పేర్కొన్నారు.యువత బెట్టింగ్ జోలికి వెళ్లకుండా చదువుపై, ఉద్యోగం, తల్లిదండ్రులకు సహకారిగా ఉండే విషయంలో దృష్టి చారించాలని ఆయన అన్నారు.మండలంలో క్రికెట్ బెట్టింగులకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు.ఈ బెట్టింగ్లకు పాల్పడి అప్పుల పాలై అనేకమంది ఆత్మహత్యల వరకు వెళ్లిన ఘటనలు అనేకమని రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నాయని ఇటువంటి వాటికి దూరంగా యువత ఉండాలని తెలిపారు.యువత అవగాహన కలిగి ఉండాలని బెట్టింగ్ జోలుకు పోవద్దని వారు విలువైన జీవితాలు నాశనం చేసుకోవద్దని తెలిపారు.ప్రతి ఒక్కరు చట్టంపై అవగాహన కలిగి చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు దూరంగా ఉండాలని,తమ విలువైన జీవితాన్ని పాడు చేసుకోకూడదని ఈ సందర్భంగా ఆయన కోరారు.



అంబేద్కర్ జయంతి సందర్భంగా శాంతి భద్రతలపై

## పోలీసుల పర్యవేక్షణ

**కాజులూరు (మనసులో మాట) మార్చి 13..** డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకల నేపథ్యంలో కాకినాడ జిల్లాలో పోలీసులు అప్రమత్తంగా వ్యవహరించాలని కాకినాడ సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ దేవరాజ్ పాటిల్ మానిష్, అన్నారు. సోమవారం మండలంలోని శలపాక గ్రామంలో డిఎస్పి దేవదాస్ మనీష్ పాటిల్ గ్రామంలో పర్యటించారు. గొల్లపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలోని శలపాక గ్రామం చిన్నపేటలో ఉన్న అంబేద్కర్ విగ్రహాన్ని సందర్శించిన ఆయన, జయంతి కార్యక్రమాలు శాంతియుతంగా జరగేలా కమిటీ సభ్యులకు సూచనలు చేశారు. ఎటువంటి గొడవలు, అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా అప్రమత్తంగా ఉండాలని, పరస్పర సహకారంతో కార్యక్రమాలను నిర్వహించాలని కోరారు. ఈ సందర్భంగా గ్రామంలో నిర్వహించిన ముగ్గుల పోటీలను కూడా ఆయన పరిశీలించారు. పోటీలలో మహిళలు, యువత ఉత్సాహంగా పాల్గొనడం గమనార్హం. ఈ కార్యక్రమంలో గొల్లపాలెం సబ్ ఇన్స్పెక్టర్ ఎమ్. మోహన్ కుమార్, పోలీస్ సిబ్బంది, గ్రామ పెద్దలు మరియు శలపాక గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రభుత్వ లాంఛనాలతో అంబేద్కర్ జయంతిని

## ఘనంగా నిర్వహించాలి



**రంపచోడవరం మనసులో మాట ఏప్రిల్ 13..** పోలవరం జిల్లా అడ్డతీగల మండలం అడ్డతీగల లో ఏప్రిల్ 14న బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతిని మండలం లో గల అన్ని పంచాయతీలలో పంచాయతీ కార్యదర్శులు అంబేద్కర్ జయంతినీ ఘనంగా నిర్వహించాలని అడ్డతీగల ఎంపీడీవో ఏవివి కుమార్ ఆదేశించారు. అలాగే కార్యాల యాలలో కూడా అంబేద్కర్ ప్రభుత్వ ఆదేశాలు ప్రకారం అంబేద్కర్ జయంతి వేడుకలు ను మండలం లోని అన్ని పంచాయ తీలు, ప్రభుత్వ కార్యాలయంలలో ఘనంగా నిర్వహించాలి. పంచాయతీ అభివృద్ధి అధికారులు, గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు పర్యవేక్షణ లో ఈ కార్యక్రమాలు జరగాలని తెలియ చేయడం జరిగింది. సచివాలయం సిబ్బంది అందరూ తప్పనిసరి గా హాజరై బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలు నిర్వహించాలని తెలియ జేసారు .

## నేటి నుంచి అగ్నిమాపక వారోత్సవాలు



**పిఠాపురం,( మనసులో మాట) ఏప్రిల్ 13 :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తుల స్పందన, అగ్నిమాపక సేవల శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 14 నుండి 20 వరకు పిఠాపురం అగ్నిమాపక కేంద్రం పరిధిలో 'అగ్నిమాపక వారోత్సవాలు - 2026' నిర్వహించనున్నారు. "సురక్షిత పాఠశాలలు, ఆసుపత్రులు, అగ్ని భద్రతపై స్పృహ ఉన్న సమాజం" అనే నినాదంతో ఈ ఏడాది అవగాహన కార్యక్రమాలు జరుగుతాయని అగ్నిమాపక అధికారి రామకృష్ణ తెలియజేశారు. ఈ సందర్భంగా అగ్ని ప్రమాదాల నివారణ, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు, విద్యార్థులకు ప్రత్యేక ప్రదర్శనలు సదస్సులు నిర్వహించనున్నట్లు తెలిపారు. అత్యవసర సేవల కోసం 0884-251501, 9963727859 నంబర్లను సంప్రదించాలని కోరారు.

# అధికారులు సుప్రీం కోర్టు ఆదేశాలను అమలు చేయాలి

### - వీధి కుక్కల నియంత్రణకు చర్యలు చేపట్టాలి - పీస్ ఫర్ పీపుల్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ డిమాండు



**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఏప్రిల్ 13:** నగరంలో వీధి కుక్కల నియంత్రణతో పాటు బిచ్చగాళ్లను బెగ్గర్స్ హోమ్ కు తరలించేందుకు సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు కార్పొరేషన్ అధికార యంత్రాంగం తక్షణం చర్యలు చేపట్టాలని పీస్ ఫరర్ పీపుల్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ లంక సత్యనారాయణ డిమాండు చేశారు. ఈ మేరకు ఆర్గనైజేషన్ ప్రతినిధులతో కలిసి సోమవారం కార్పొరేషన్ పీజీఆరఎస్‌లో డిప్యూటీ కమిషనర్‌కు వినతి పత్రం అందజేశారు. అనంతరం కార్పొరేషన్ వద్ద లంక సత్యనారాయణ మాట్లాడుతూ చాలా ఏళ్లుగా వీధి కుక్కల వల్ల ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, ఇంటి నుంచి బయటికి రావాలంటనే భయపడే పరిస్థితులు నెలకొన్నాయన్నారు. ఎక్కడా చూసినా 15 నుంచి 20 కుక్కలు గుంపులుగా తిరుగుతూ వాహనాలపై వచ్చే వారి వెంటపడి దాడులు చేస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కుక్క కాటు వల్ల వచ్చే రేబీస్‌తో మృత్యువాత పడుతున్నారన్నారు. సుప్రీం కోర్టు జడ్జిమెంట్ ప్రకారం బిచ్చగాళ్లను బెగ్గర్స్ హోమ్ లో ఉంచాల్సి వున్నా అధికారులు అటువంటి చర్యలు చేపట్టడం లేదన్నారు. విచ్చలవిడిగా ముఖ్య రహదారుల్లో తిరగడం వల్ల ప్రమాదాలకు గురవుతున్నారని, కొందరు నేరస్తులు బిచ్చగాళ్ల ముసుగులో తప్పించుకుంటున్నారన్నారు. ఉచిత ఆహారం, వసతి వంటి సౌకర్యాలు లేకపోవడంతో రోడ్లపైనే తిరుగుతున్నారని తెలిపారు. రాష్ట్రంలోనే పరిశుభ్రతా అవార్డు గెలుచుకున్న కార్పొరేషన్ ఈ సమస్యలపై వెంటనే దృష్టి సారించి సుప్రీం కోర్టు ఇచ్చిన ఆదేశాలను అమలు చేయాలని కోరారు. ప్రతిష్ఠాత్మకమైన గోదావరి పుష్కరాల సమయంలో వచ్చే కోట్లాది మంది పర్యాటకులు వీధి కుక్కలు, బిచ్చగాళ్ల వల్ల ఇబ్బందులు పడే పరిస్థితి రాకుండా యుద్ధప్రాతిపదికన స్పందించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో కార్యదర్శి దేవత సుధాకర్, ఉపాధ్యక్షులు గువ్వల వెంకటేశ్వరరావు, చల్లగాలి వెంకట రామరాజు, కోశాధికారి శిరికి నాయుడు, పమిడిపాటి కోటేశ్వరరావు, పీసీసీ కార్యదర్శి బెజవాడ రంగారావు పాల్గొన్నారు.

# కోరంగి మాజీ సర్పంచ్ మంగేష్ దంపతులకు ఘన సత్కారం



**తాళ్లరేవు (మనసులో మాట) ఏప్రిల్ 13:** మండల పరిధిలోని కోరంగి గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్, వైఎస్సార్సీపీ నాయకురాలు పెయ్యల మంగేష్, శ్రీనివాస్ దంపతులను సోమవారం ఘనంగా సత్కరించారు. స్థానిక పంచాయతీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నాయకులు, ప్రజా ప్రతినిధులు, పంచాయతీ, సచివాలయం, వివిధ శాఖల అధికారులు మంగేష్, శ్రీనివాస్ దంపతులను పూలమాలలు, దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించి అభినందించారు. అదేవిధంగా వార్డు మాజీ సభ్యులను కూడా సత్కరించి జ్ఞాపికలను అందజేసారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ సభ్యులు దొమ్మేటి సామ్యూల్సాగర్, వైఎస్సార్సీపీ మండల అధ్యక్షుడు కాదా గోవిందకుమార్ తదితరులు మాట్లాడుతూ ఐదేళ్ల పాలనలో మంగేష్ చేసిన సేవలను కొనియాడారు. రాజకీయాలకు కొత్త అయినప్పటికీ అన్ని వర్గాల ప్రజలు, నాయకులను సమన్వయం చేసి తనదైన శైలిలో పంచాయతీని అభివృద్ధి బాట పట్టించారని అభినందించారు. పంచాయతీ ప్రత్యేకాధికారి విజెవి రమణ, ఎంపీటీసీ సభ్యులు పోతుల రత్నకుమారి, పాలెపు పోశియ్య, పంచాయతీ మాజీ ఉపసర్పంచ్ కామాడి భైరవమూర్తి, మాజీ జెడ్పీటీసీ సభ్యురాలు పి. రామలక్ష్మి, నాయకులు రేవు మల్లీశ్వరి, దడాల జగదీశ్వరరావు, అత్తిలి బాబూరావు, టేకుమూడి ఈశ్వరావు, బర్రే లక్ష్మీనరసింహరాజు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# వేల్పూరు విఘ్నేశ్వర స్వామి వార్షికోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఆరిమిల్లి



**తణుకు (మనసులో మాట), ఏప్రిల్ 13:** మండల పరిధిలోని వేల్పూరు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ విఘ్నేశ్వర స్వామి వారి దేవాలయ 20 వ వార్షికోత్సవం సోమవారం అత్యంత వైభవంగా జరిగింది. ఈ వేడుకల్లో భాగంగా ఏర్పాటు చేసిన అన్నసమారాధన కార్యక్రమంలో తణుకు నియోజకవర్గ శాసనసభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ పాల్గొన్నారు.

ముందుగా ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్యేకు అర్చకులు, కమిటీ సభ్యులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ఆయన స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. స్వామివారి కృపతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. అనంతరం భక్తులకు స్వయంగా అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నేతలు, ఆలయ కమిటీ సభ్యులు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో కోదండరాముని విగ్రహాల ఊరేగింపు - కుక్కుటేశ్వర ఆలయం వద్ద ఘన స్వాగతం

**పిఠాపురం, (మనసులో మాట) ఏప్రిల్ 13 :** నీలాచల పర్వతం (బోడికొండ) పైన ధ్వంసమైన శ్రీ కోదండ రామస్వామి, సీతా, లక్ష్మణ మూర్తుల విగ్రహాలను శాస్త్రోక్తంగా నిమజ్జనం చేసేందుకు చేపట్టిన రథయాత్ర సోమవారం మధ్యాహ్నం పిఠాపురం శ్రీ కుక్కుటేశ్వర స్వామి వారి దేవస్థానానికి చేరుకుంది. ఆలయ అర్చకులు, వేద పండితులు, పురోహిత సంఘం వారు మంగళవాయిద్యాల నడుమ స్వామివారికి ఘనంగా స్వాగతం పలికారు. విగ్రహాలకు ఫలపుష్పాలు సమర్పించి, వేద మంత్రోచ్ఛారణలతో వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ తుమ్మల బాబు, మాజీ ఎమ్మెల్యే పెండెం దొరబాబు, జనసేన పట్టణ అధ్యక్షురాలు చిక్కాల వరలక్ష్మి, జనసైనికులు వీర మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# పిఠాపురం అభివృద్ధి పనులపై సమీక్ష

## - త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశం

**పిఠాపురం, ( మనసులో మాట) ఏప్రిల్ 13 :** రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు, వ్యక్తిగత కార్యదర్శి మధుసూదన్ సోమవారం పిఠాపురం నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించారు. నియోజకవర్గంలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి, అధికారులతో సమీక్ష నిర్వహించారు.



**క్షేత్రస్థాయి పరిశీలన**

పర్యటనలో భాగంగా తొలుత పిఠాపురం పట్టణ పరిధిలోని 'నగర వాటిక'ను సందర్శించారు. అనంతరం కొత్తపల్లి మండలంలోని స్కీమ్ వాటర్ వర్క్స్‌ను సందర్శించి, నీటి సరఫరా వ్యవస్థను పరిశీలించారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులు వెండర్లతో మాట్లాడి పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు.

**జిల్లా కలెక్టర్‌తో సమీక్ష**

పర్యటన అనంతరం మధుసూదన్ జిల్లా కలెక్టర్‌ను కలిసి నియోజకవర్గ అభివృద్ధి పనులపై ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా పిఠాపురం నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలని, ప్రస్తుతం కొనసాగుతున్న అభివృద్ధి పనులన్నింటినీ నిర్ణీత గడువులోగా, నాణ్యతతో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పాడా పీడీ శివ రామ్ ప్రసాద్ కాకినాడ ఆర్డీఓ మల్లి బాబు , డీఎఫ్ఓ , డ్వామా పీడీ, పిఠాపురం కొత్తపల్లి తహశీల్దార్లు వివి గోపాలకృష్ణ, చిన్నారావు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జలధార జలహారతి అమలు కార్యచరణ పై ఆదేశాలు

## - కాకినాడ కలెక్టర్ ఎం ఎన్ హరేంద్ర ప్రసాద్

**కాకినాడ (మనసులో మాట) ఏప్రిల్ 13..** జలధార జలహారతి కార్యక్రమం క్రింద జల వనరులను పెంపొందించి, నీటి భద్రతను బలోపేతం చేసే పనులను గ్రామ, మండల స్థాయిలో గుర్తించి ప్రతిపాదించాలని కాకినాడ జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ అదికారులను ఆదేశించారు.



సోమవారం సాయంత్రం కలెక్టరేట్ కోర్టుక హాలులో డ్వామా, ఇరిగేషన్, పంచాయితీరాజ్, డ్రైన్స్, గ్రౌండ్ వాటర్, ఫారెస్ట్ శాఖ అధికారులు, సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించి జలధార-జలహారతి కార్యక్రమ అమలు కార్యాచరణలపై ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామంలో అందుబాటులో ఉన్న నీటి వనరులు, వాటి ప్రస్తుత వినియోగం, వాటిని మరింత ప్రయోజనదాయకంగా మలచేందుకు అవసరమైన పనులు గుర్తించి సత్వరం ప్రతిపాదించాలని అధికారులకు సూచించారు. నీటి స్ట్రక్చర్ల సూయిజ్ లు, షట్టర్లు ల రిపేర్లు, బండ్ ల పటిష్టీకరణ, కొండవాగులపై చెక్ డామ్ ల ఏర్పాటుకు అవకాశాలు, చెరువుల గొలుసు కట్టు వ్యవస్థల పునరుద్దరణ, హాండ్ పంపులు, బోరుబావుల రిచార్జింగ్, వినియోగంలో లేని పశు త్రాగునీటి తొట్టెలను శుభ్రపరచి వాడకంలోకి తేవడం వంటి పనులు గుర్తించి యాప్ లో నమోదు చేయాలన్నారు. డెల్టా ప్రాంతంలో కాలువల శివారు భూములకు కూడా నీరు అందించేట్లు, వరద సమయాల్లో ముంపు నివారించేట్లు దోహదం చేసే పనులు గుర్తించాలని తెలిపారు. గర్తించిన పనులకు ప్రాధాన్యత ప్రకారం ప్రతిపాదించి, మంజూరు పొందాలని, పనులన్నిటినీ జూన్ 9వ తేదీలోగా పూర్తి చేసేందుకు చురుగుగా చర్యలు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. జలధార-జలహారతి కార్యక్రం క్రింద ఆవాసాల్లో సుస్థిర అభివృద్దికి దోహదం చేసే జల సంరక్షణ పనులు ప్రతిపాదించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.

ఈ సమావేశంలో డ్వామా పిడి మధుసూధనరావు , జడ్పి సిఈఓ వివివిఎస్ లక్ష్మణరావు, ఏలేరు డివిజన్ ఈఈ జి.శేషగిరిరావు, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ ఎండి మతిన్, పంచాయితీరాజ్ ఎస్ఈ ఎపిఎస్ శ్రీనివాసరావు, అటవీ అధికారి బి.ఎస్.పద్మజ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలి

## - ఎమ్మెల్యే గిడ్డి

**అయినవిల్లి( మనసులో మాట) ఏప్రిల్ 13 :** ఆరుగాలం కష్టపడి రైతులు పండించిన పంటను దళారులను నమ్మి తక్కువ ధరకు అమ్ముకోవద్దని ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలు ద్వారా ధాన్యాన్ని విక్రయించుకోవాలని పి గన్నవరం నియోజకవర్గ ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ రైతులకు సూచించారు. సోమవారం అయినవిల్లి మండలం నేదునూరు సొసైటీ కార్యాలయం వద్ద ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం రబీ సీజన్లో పండించే వరి పంట చేతికందే సమయం కాబట్టి రైతులు తమ ధాన్యాన్ని ప్రభుత్వం అందించే మద్దతు ధరకు కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకోవాలని సూచించారు. ప్రస్తుతం రబీ సీజన్ ఆశించిన రీతిలో ధాన్యం దిగుబడి వచ్చేందుకు పంటలు సమృద్ధిగా పండాయన్నారు. రైతులు వద్దనుండి ధాన్యం కొనుగోలు చేయడానికి తగినన్ని గోనె సంచులు జిల్లా అధికారులు సొసైటీలకు పంపించడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం రైతు పక్షపాతి అని రైతులకు అన్ని విధాలుగా ఆదుకోవడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు



పనిచేస్తున్నారన్నారు. ఇప్పటికే రైతు భరోసా సాయాన్ని కేంద్ర ఇచ్చే సాయంతో పాటు రాష్ట్రం ఇచ్చే వాటాన్ని మూడు విడుదల రైతులకు చెల్లించడం జరిగింద న్నారు. ప్రస్తుతం వ్యవసాయం చేయడానికి అధిక ఖర్చులు అవుతున్నాయని ఎకరాకు సాగు చేయాలంటే 30వేలనుండి 35వేల వరకు ఖర్చవుతుంద ని ప్రభుత్వం ప్రస్తుతం ఇచ్చే మద్దతు ధర ఇంకా పెంచాలని కొంతమంది రైతులు నా దృష్టికి తీసుకువచ్చారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. వచ్చే దాళ్వా సీజన్ నుండి బస్తా కు 2000 రూపాయలు రాష్ట్రప్రభుత్వం అందించడానికి సిద్ధంగా ఉందని రైతులెవరు ఆందోళన పడనవసరం లేదని ఎమ్మెల్యే రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు వర్రే శ్రీను స్థానిక ఎంపీటీసీలు కూటమి నాయకులు ప్రత్యేక అధికారి విద్యాపతి అగ్రికల్చర్ ఏవో శోభ సొసైటీ సిఈఓ లక్ష్మణరావు ధాన్యం కొనుగోలు కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.



# చలివేంద్రాన్ని ప్రారంభించిన జక్కంపూడి రాజా

**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఏప్రిల్ 13:** రాజమహేంద్రవరంలో వై జంక్షన్ లో ఆటో స్టాండ్ వద్ద ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని సోమవారం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు, రాజానగరం మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా ప్రారంభించారు. వీరాంజనేయ ఆటో యూనియన్ నాయకులు రాజాకి ఘన స్వాగతం పలికారు. వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చడం కోసం కూలింగ్ ప్యూర్ పై వాటర్ చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. చలివేంద్రం ప్రారంభోత్సవం సందర్భంగా తొలి రోజు రాజా చేతుల మీదుగా మజ్జిగ పంపిణీ చేశారు. పెట్రోల్ బంక్ యజమాని నాళం నరసింహారావు, వీరాంజనేయ ఆటో స్టాండ్ ఆధ్వర్యంలో ఈ చలి వేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఆటో యూనియన్ అధ్యక్షుడు యూ ఉమామ హేశ్వరరావు, కార్యదర్శి గవర కోటేశ్వరరావు, ఉపాధ్యక్షుడు యూ శ్రీను, ఇతర యూనియన్ సభ్యులు ఆటో డ్రైవర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. విద్యుత్ షాక్ గురైన సుధీర్ ను పరామర్శించి,

# ఆర్థిక సహాయం చేసిన ఎమ్మెల్సీ తోట



**మండపేట (మనసులో మాట) ఏప్రిల్ 13..** మండపేట నియోజకవర్గం కపిలేశ్వరపురం గ్రామానికి చెందిన స్థానిక దళిత యువకుడు నాగబత్తుల సుధీర్ విద్యుత్ షాక్ గురై కుడి చేతిని మొత్తం తొలగించారు. స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ తోటత్రిమూర్తులు,నాయకులు కార్యకర్తలు తమవంతు ఆర్థిక సహాయం గా 1,00,500/- రూపాయలు నగదు గా అందించారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు గూటం సత్యనారాయణ, గ్రామ పార్టీ అధ్యక్షుడు అంగాని నూకరాజు , చోడే నాని బాబు చూడే సూరిబాబు కళ్యాణ్,వైస్ ఎంపీపీ గుణ్ణం భాను ప్రసాద్ ఎంపిటిసి పలివెల మధు నాగబత్తుల సుధీర్, ఎంపీటీసీ గొల్లపల్లి సోనియా కట్ట మురళి కృష్ణ పిప్పర సంపత్ రావు చింతా పెద్దబాబు,కందుల శ్రీను,పీతల శ్రావణ్ కుమార్ కన్నా శ్రీను కుడిపూడి విజయ్ నేతిపూడి శేఖర్ మేడిశెట్టి పండు వెంటపడి వెంకన్న బాబు వంగ నల్ల శ్రీను ప్రగడ అర్జున్ రావు కవల శ్రీను పాలింగి శ్రీను పాలింగి కృష్ణ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరామం నేత్రాలు దానం



**తాళ్లరేవు (మనసులో మాట) ఏప్రిల్ 13:** మండల కేంద్రమైన తాళ్లరేవు గ్రామానికి చెందిన పుప్పాల శ్రీరామం (70) సోమవారం అనారోగ్యంతో మృతి చెందారు. లయన్స్ ప్రతినిధులు నేత్రదానం ప్రాముఖ్యతను వివరించడంతో ఆయన భార్య, కుటుంబసభ్యుల అంగీకారం మేరకు శ్రీరామం నేత్రాలను కాకినాడ బాదం బాలకృష్ణ ఐ బ్యాంకుకు దానం చేసారు. ఐ బ్యాంకు టెక్నీషియన్స్ రవి, నానిలు శ్రీరామం నేత్రాల కార్నియాలను సేకరించారు. అంతటి విషాద సమయంలోనూ నేత్రాలను దానం చేసిన కుటుంబ సభ్యులను పుప్పాల రెడ్డినాయుడు, కృష్ణమూర్తి, సీతాపతిరావు, జనార్దన్, నరసింహం, సతీష్, నల్లం వేణు, నూకల వెంకట్రాయుడు. విళ్ల వెంకటేశ్వరరావు. గోనెమడతల రవి. ఏడిద తాతీలు, వాసు తదితరులు అభినందించారు.